
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
మంగళవారం
హైదరాబాద్
01.04.2025
సంపుటి : 15 సంచిక: 202
పేజీలు: 8 వెల: రూ.5
@ChattamTV



## ఓఆర్ఆర్‌పై టోల్ ఛార్జీల పెంపు

*హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలను పెంచారు. నేటి నుంచి పెరిగిన ఛార్జీలు అమలులోకి రానున్నాయి. కారు, జీపు, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు రూ.10 పైసలు పెంచారు. దీంతో ఈ ఛార్జీ రూ.2.34 నుంచి రూ.2.44కు పెరిగింది. మినీ బస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు రూ.3.77 నుంచి రూ.3.94కు పెంచారు. 2 యాక్సిల్ బస్సులకు కి.మీకు రూ.6.69 నుంచి రూ.7కు పెంచారు. భారీ వాహనాలకు కి.మీకు రూ.రూ.15.09 నుంచి రూ.15.78కి పెంచారు. ఓఆర్ఆర్‌పై ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థ టోల్ వసూలు చేస్తోంది.*

# బెట్టింగ్ యాప్స్ అంతమే లక్ష్యం



- ఐజీ రమేశ్ నేతృత్వంలో ఐదుగురితో సిట్

**చట్టంహైదరాబాద్:** బెట్టింగ్ యాప్స్‌పై ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురు నటీనటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్లపై పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. సినిమా హీరోలు, యూట్యూబర్ల ప్రమోషన్ కారణంగానే వాటికి డిమాండ్ పెరిగిందని భావిస్తున్న ప్రభుత్వం ఈ కేసు మూలాలను తెలుసుకోవడంతోపాటు కూకటి వేళ్లతో పెకిలించేందుకు రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా ఐదుగురు పోలీసు అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందానికి చీఫ్గా ఐజీ రమేశ్ను నియమించింది. సిట్ సభ్యులుగా సింధు శర్మ, వెంకటలక్ష్మి, చంద్రకాంత్, శంకర్ ఉన్నారు. ఇక సిట్ 90 రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని డీజీపీ జితేందర్ ఆదేశించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం నివేదిక కీలకంగా మారే అవకాశం ఉంది. ఐజీ రమేశ్ నేతృత్వం లో ఏర్పాటైన సిట్ ప్రత్యేకంగా బెట్టింగ్ యాప్స్ మొత్తం ఎన్ని చలామణిలో ఉన్నాయి..? అవి ఏ దేశం నుంచి ఆపరేట్ అవుతున్నాయి. ఇన్ ఫ్లూయెన్సర్లకు డబ్బులు ఎలా అందుతున్నాయి అనే అంశాలపై ప్రధానంగా దృష్టి సారించనుంది.

**90 రోజుల్లో ఫుల్ రిపోర్ట్**

ప్రాణాలు తీసిన బెట్టింగ్ యాప్స్‌పై కొరడా ఝుళిపించాలని భావిస్తున్న ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని పూర్తి స్థాయిలో తేల్చేందుకు సిట్ ఏర్పాటు చేయడంతో వీటి ప్రమోషన్ల కోసం పనిచేసిన సినిమా నటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇంత జరుగుతుందని తెలియక ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారు ఆందోళనలో పడ్డారు. ఈ కేసు తమకు ఏ విధంగా మెడకు చుట్టుకుంటుందోనన్న భయాందోళనలు వారిని వెంటాడు తున్నాయి. ప్రమోట్ చేసిన యాప్ లలో చైనాకు చెందినవే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంలోని విదేశీ వ్యవహారాల శాఖ సాయాన్ని కూడా సిట్ తీసుకునే అవకాశం ఉంది. బెట్టింగ్ యాప్స్ కారణంగా నష్టపోయిన, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలతో సిట్ మాట్లాడనుంది. దీంతో పాటు చనిపోయిన వారు వినియోగించిన బ్యాంకు ఖాతాలను, వారి మొబైల్ ఫోన్ ద్వారా ఏ గేమ్ ఆడారు..? ఏ గేమ్ తో ఎంత మేరకు నష్ట పోయారు..? అనే అంశాలను కూలంకశంగా తెలుసుకొనే అవకాశం ఉంది.



# ఆ 400 ఎకరాలు ప్రభుత్వానిదే

## కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ కీలక ప్రకటన

- న్యాయపోరాటం ద్వారా దక్కించుకున్నట్లు వెల్లడి
- 2 డాక్యుమెంట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- అంగుళం భూమి కూడా సెంట్రల్ యూనివర్సిటీది కాదు
- అటవీ భూమి అంటూ తప్పుడు ప్రచారం జరుగుతోందని వెల్లడి
- టీజీఐఐసీ ప్రకటనను ఖండించిన హెచ్‌సీయూ
- రాహుల్ గాంధీ స్పందించాలని కేటీఆర్ డిమాండ్

**చట్టం హైదరాబాద్ :** కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ కీలక ప్రకటన చేసింది. ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ భూమి లేదని తెలిపింది. ఈ మేరకు 2 డాక్యుమెంట్లు విడుదల చేసింది. వాటి ప్రకారం.. 2004 ఫిబ్రవరి 3న 534.28 ఎకరాల భూమిని ప్రభుత్వానికి హెచ్‌సీయూ అప్పగించింది. అదేరోజు గోపనపల్లిలో 397.16 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం హెచ్‌సీయూకి కేటాయించింది. సంబంధిత డాక్యుమెంట్లపై హెచ్‌సీయూ అప్పటి రిజిస్ట్రార్, శేరిలింగంపల్లి అప్పటి రెవెన్యూ అధికారులు సంతకాలు చేశారు. ''కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే. ఈ భూమి యజమాని తానేనని న్యాయస్థానం ద్వారా ప్రభుత్వం నిరూపించుకుంది. ప్రైవేటు సంస్థకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయపోరాటం ద్వారా దక్కించుకుంది. అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువులు లేవు. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా సెంట్రల్ యూనివర్సిటీది కాదని తేలింది. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి, పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రాజెక్ట్‌ను వ్యతిరేకించే కొందరు రాజకీయ నాయకులు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు. 400ఎకరాల భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉంది. అటవీ భూమి అంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. 400 ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉంది. దీనిలో బఫెల్లో లేక్, పీకాక్ లేక్ లేవు. ప్రపంచస్థాయి ఐటీ మౌలిక వసతులు, అనుసంధానత పెంపు, తగినంత పట్టణ స్థలాల లభ్యత అనే ప్రభుత్వ ప్రాధాన్యానికి ప్రస్తుత ప్రాజెక్టు కట్టుబడి ఉంది'' అని టీజీఐఐసీ పేర్కొంది.

**ఎలాంటి సర్వే జరగలేదు : హెచ్‌సీయూ**

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఖండించింది. ఈ మేరకు హెచ్‌సీయూ రిజిస్ట్రార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 2024 జులైలో అక్కడ ఎలాంటి సర్వే నిర్వహించలేదని, ఇప్పటి వరకు భూమి ఎలా ఉందన్నదానిపై ప్రాథమిక పరిశీలన మాత్రమే చేశారని అన్నారు. హద్దులకు అంగీకరించినట్లు టీజీఐఐసీ చేసిన ప్రకటనను ఖండిస్తున్నట్లు చెప్పారు. '' ఇప్పటి వరకు భూమి సరిహద్దులు గుర్తించలేదు. దీనిపై హెచ్‌సీయూకి సమాచారం ఇవ్వలేదు. ఆ భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని చాలా కాలంగా కోరుతున్నాం. భూమి కేటాయించడంతోపాటు పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడాలని మరోసారి కూడా ప్రభుత్వాన్ని కోరతాం'' అని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

**నెమళ్లు సాయం కోరుతున్నాయి : కేటీఆర్**

హెచ్‌సీయూ సమీపంలోని భూముల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికైనా స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ''400 ఎకరాల విలువైన స్థలాన్ని నాశనం చేస్తూ గ్రీన్ మర్డర్‌కు పాల్పడుతున్నారు. ఆ స్థలంలో బుల్డోజర్లు, జేసీబీలు తిరుగుతున్నాయి. వాటిని చూసి అక్కడి నెమళ్లు సాయం కోసం చూస్తున్నాయి. ఇప్పటికైనా రాహుల్ గాంధీ నోరు విప్పరా? ఇవన్నీ చూస్తూ కూడా ఆయన మాట్లాడకపోతే ఎలా?'' అని కేటీఆర్ ప్రశ్నించారు.

# కశ్మీర్ లోయలో వందేభారత్ రైలు

- తొలిసారి ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- ఏప్రిల్ 19న కూత పెట్టనున్న ట్రైన్



**న్యూఢిల్లీ:** కశ్మీర్ లోయలో తొలిసారి వందేభారత్ రైలు సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఏప్రిల్ 19న తొలి వందే భారత్ రైలు కాట్రా నుంచి కశ్మీర్‌కు పరుగులు పెట్టనుంది. ఉదంపుర్‌శ్రీనగర్ బారాముల్లా మధ్య 272 కి.మీల మేర ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన రైలు లింక్ ప్రాజెక్టు పూర్తయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 19న ప్రధాని మోదీ ఉదంపుర్ వస్తారని.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనను సందర్శించి.. ప్రారంభిస్తారని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అనంతరం కాట్రా నుంచి వందేభారత్ రైలుకు పచ్చజెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. జమ్మూ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నందున జమ్మూ కాట్రా శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తొలుత కాట్రా నుంచి ప్రారంభం కానుంది. ఈ రైలు లింక్ ప్రాజెక్టు గత నెలలోనే పూర్తయిందని.. ట్రయల్ రన్ కూడా విజయవంతంగా నిర్వహించగా రైల్వే సేఫ్టీ కమిషన్ రైలు సర్వీసులు నడిపేందుకు ఆమోదం తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. ఈ రైలు ప్రారంభోత్సవంతో కశ్మీర్‌కు ప్రత్యక్ష రైలు అనుసంధానం చేపట్టాలన్న చిరకాల డిమాండ్ నెరవేరనట్లవుతుంది. ప్రస్తుతం కశ్మీర్ లోయలోని సంగల్దాన్, బారాముల్లా మధ్య, అలాగే, కాట్రా నుంచి దేశంలోని మిగతా గమ్యస్థానాలకు మాత్రమే రైల్వే సర్వీసులు ఉన్నాయి. కశ్మీర్‌ను రైల్వే సర్వీసులతో అనుసంధానించే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు 1997లోనే ప్రారంభమైనప్పటికీ.. అనేక భౌగోళిక, వాతావరణ సవాళ్లు, ప్రతికూల పరిస్థితుల కారణంగా జాప్యం చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టులో మొత్తం 119 కి.మీల పొడువునా 38 సొరంగాలు ఉండగా.. వీటిలో 12.75 కి.మీల మేర నిర్మించిన టీ49 సొరంగం అత్యంత పొడవైనది. అలాగే, ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో 927 వంతెనలు సైతం ఉన్నాయి.

# 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం

- యువ పారిశ్రామికవేత్తలను బలంగా ప్రోత్సహిస్తున్నాం



**చట్టం హైదరాబాద్ :** భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్‌లో వికసిత్ భారత్ ఎంటర్‌ప్రెన్యూర్ నెట్ వర్క్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పారిశ్రామికవేత్తల అభివృద్ధికి మార్గదర్శనం చేయడానికి వికసిత్ భారత్ ఎంటర్‌ప్రెన్యూర్ సంస్థను హైదరాబాద్‌లో ప్రారంభించుకున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. లక్షలాది ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే సంస్థ లక్ష్యమన్నారు. యువత పరిశోధనలు చేయాలని, తమ సొంత వ్యాపారాలను ప్రారంభించాలని ఆకాంక్షించారు. అలాంటి వారికి సరైన మార్గదర్శనం అవసరమని అభిప్రాయపడ్డారు.

**వ్యాపార రంగంలోకి రావాలి**

గ్రామీణ ప్రాంతాలు, నియోజకవర్గ కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో భారీ స్థాయిలో పారిశ్రామికవేత్తలను తయారు చేయడం అవసరమని కిషన్ రెడ్డి అన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతికత ద్వారా మార్పులు తీసుకురావాలని సూచించారు. ప్రధాని మోదీ స్టార్టప్లను, యువ పారిశ్రామికవేత్తలను బలంగా ప్రోత్సహిస్తున్నారని.. బ్యాంకుల నుంచి రుణాలు, ఇతర అనుమతుల క్లియరెన్స్ ప్రక్రియలను సులభతరం చేసినట్లు చెప్పారు. విద్యార్థులు తమ చదువు పూర్తయిన తర్వాత వ్యాపార రంగంలోకి ప్రవేశించి.. దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఎస్ఆర్‌హెచ్ వర్సెస్ హెచ్‌సీయే వివాదంపై సీఎం సీరియస్

- పాసుల విషయంలో బెదిరించిన అంశంపై విజిలెన్స్ ఎంక్వైరీకి ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎస్ఆర్‌హెచ్‌ను పాసుల విషయంలో ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక




**చట్టం ,హైదరాబాద్:** హెచ్‌సీఏ సన్ రైజర్స్ హైదరాబాద్ వివాదంపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్నివేధింపులు గురి చేసి పాసులు అడిగిన విషయంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసుల విషయంలో బెదిరించిన అంశంపై విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలని సూచించారు. విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీకాంత్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌ఆర్‌హెచ్‌ను పాసులు విషయంలో ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే పాసుల వ్యవహారంపై సీఎంఓ కార్యాలయం వివరాలు సేకరించింది. తాజా, ఇదే అంశంపై సీఎం రేవంత్ సైతం స్పందించారు.

**అసలేం జరిగిందంటే?**

ఉచిత పాస్‌ల విషయంలో (ఐపీఎల్ 2025) సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య గొడవలు తారా స్థాయికి చేరాయి. పాసుల కోసం హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు తీవ్రంగా వేధిస్తున్నాడని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ సంచలన ఆరోపణలు చేసింది. ఇలా చేస్తే హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని బెదిరించింది. ఈ అంశానికి సంబంధించి సన్‌రైజర్స్ జనరల్ మేనేజర్ టిబి శ్రీనాథ్ హెచ్‌సీఏ కోశాధికారి సీజే శ్రీనివాస్ రావు ఓ ఘాటు లేఖ రాశారు.

**ఇలాంటి ప్రవర్తన సహించం**

ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ ఉన్నతాధికారులు, ముఖ్యంగా అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు వేధింపులు తీవ్రమయ్యాయి. ఇలాంటి ప్రవర్తనను మేము ఏమాత్రం సహించం. ఇలాగే కొనసాగితే మేము వేదికను మార్చుకునేందుకు మేం వెనకాడం. మేము ఉప్పల్ స్టేడియంను హోం గ్రౌండ్‌గా ఎంచుకుని మ్యాచ్‌లు ఆడటం వారికి ఇష్టం లేనట్లుంది. ఇలా అయితే లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరుతున్నాం. తద్వారా ఈ విషయాన్ని బీసీసీఐ, తెలంగాణ ప్రభుత్వం, మా యాజమాన్యానికి తెలియజేయగలరు. మీకు ఇష్టం లేకపోతే మీరు కోరుకున్నట్లే హైదరాబాద్ నుంచి తరలిపోతామని సన్‌రైజర్స్ ప్రతినిధి హెచ్‌సీఏ కోశాధికారికి రాసిన ఈమెయిల్‌లో పేర్కొన్నారు. గత 12 సంవత్సరాలుగా హెచ్‌సీఏతో కలిసి పనిచేస్తున్నాము. గత సీజన్ నుండి మాత్రమే ఈ సమస్యలు, వేధింపులు ఎదుర్కొంటున్నాము. ముందుగా చేసుకున్న ఒప్పందంలో భాగంగా వారికి ప్రతి సీజన్‌లో 50 కాంప్లిమెంటరీ టికెట్లు ఇస్తున్నాము. ఈ ఏడాది వారు అదనంగా మరో 20 టికెట్లు అడుతున్నారు. ఈ విషయం మా దృష్టికి వచ్చినప్పుడు పరస్పరం చర్చించి స్నేహపూర్వక పరిష్కారానికి వస్తామని వారికి తెలియజేసాము.




# ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

- తొలివిడతగా 12,500 టన్నుల బియ్యం
- కాకినాడ పోర్టులో జెండా ఊపి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్
- ఇతర దేశాలతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడి
- గత ప్రభుత్వాలు ఇటువంటి ప్రయత్నాలు చేయలేదని విమర్శలు

చట్టం కాకినాడ : ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం ఎగుమతులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఆ దేశంతో జరిగిన ఒప్పందం ప్రకారం 8 లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు సర్కార్ సిద్ధమైంది. ఇందులో భాగంగా సోమవారం తొలివిడతగా 12,500 టన్నుల బియ్యం లోడ్‌తో వెళ్తున్న షిప్‌ను ఏపీలోని కాకినాడ పోర్టు వద్ద మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. బియ్యం ఎగుమతికి సంబంధించి ఇతర దేశాలతోనూ సంప్రదింపులు జరుగుతున్నట్లు మంత్రి తెలిపారు. ఇక నుంచి ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి చేసే బియ్యాన్ని వయా కాకినాడ మీదుగా పంపించనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతుందని.. రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని సివిల్ సప్లయి ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు ఇటువంటి ప్రయత్నాలు చేయలేదని.. స్వయంగా నేను వెళ్లి రైస్ ఎగుమతులలపై చర్చిస్తానని చెప్పారు. వరి రైతులకు మేలు జరిగేలా ఆఫ్రికా, సౌత్ ఈస్ట్ ఏసియాలో మార్కెట్ ఎక్స్ ప్లోరర్ చేస్తామని ఉత్తమ్ స్పష్టం చేశారు.

# దండకారణ్యంలో తుపాకుల మోత





- దంతెవాడ- బీజాపూర్ బోర్డర్‌లో మళ్లీ ఎన్కౌంటర్
- మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ
- మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక మృతి
- రేణుకది వరంగల్ జిల్లా జనగామ

**చట్టం ఏటూరునాగారం:** మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన భారీ ఎదురుకాల్పుల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రెస్ టీమ్ ఇన్‌ఛార్జ్ మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక మరణించారు. దంతెవాడ బీజాపూర్ బోర్డర్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే నిఘా వర్గాల సమాచారంతో జవాన్లు దండకారణ్యంలో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 9గంటల సమయంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ బీజాపూర్ బోర్డర్ తుపాకుల మోతతో దద్దరిల్లింది. దంతెవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య సోమవారం భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక అలియాస్ చైతే అలియాస్ సరస్వతి మరణించినట్లు దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ అధికారికంగా ప్రకటించారు. రేణుక తెలంగాణలోని వరంగల్ జిల్లా జనగామ నివాసి. ఆమె తలపై రూ.25లక్షల రివార్డ్ ఉన్నట్లు చెప్పారు. కాల్పుల అనంతరం, ఆటోమెటిక్ ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్‌తో పాటు మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పెద్ద సంఖ్యలో మృతి..కాగా, ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు 135మంది మావోయిస్టులు మృతి చెందగా.. గతేడాది 219మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది జనవరిలో భద్రతా సిబ్బందిని లక్ష్యంగా మావోయిస్టులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. అదే నెల చివర్లో.. కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఫిబ్రవరిలో బీజాపూర్ జిల్లాలోనే జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు. బీజాపూర్‌దంతెవాడ సరిహద్దుల్లోని.. గంగలూరు పరిధి ఆంద్రి దండకారణ్యంలో మార్చి 20వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు, ఓ డీఆర్‌జీ జవాన్ రాజు మరణించారు. అదే రోజున కాంకేర్ జిల్లా ఛోటెబేథియా కోరోస్కోడో గ్రామంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## రెంజల్ మండలంలో ఘనంగా జరుపుకున్న ఈద్‌ఉల్ ఫితర్ పండుగ



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం ప్రతి గ్రామంలో ఈద్‌ఉల్‌ఫితర్ పండుగను సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర గ్రంథం దివ్య ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లిం సోదరులు నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు చేపట్టి ఐదు సార్లు నమాజులు చేసి ఉదయం సహారతో ప్రారంభించి, సాయంత్రం ఇఫ్తార్ తో విరమణ చేస్తారు. పూర్వకాలం నుండి వస్తున్న ఆచారం పాటిస్తూ రాష్ట్ర నెలవంక నిర్ధారణ కమిటీ సూచనల మేరకు దీక్షలు విరమించిన తర్వాత రోజు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటరు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, ముస్లిం సోదరులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామికి అన్నాభిషేకం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడింది. సోమవారం రంజాన్ పండుగ సెలవు దినం సైతం ఉండడంతో ఆలయంలో భక్తుల రద్దీ మరింత పెరిగింది. స్వామివారికి ఉదయం నుండి విశేష అభిషేకాలు, హారతి, అర్చనలు, అన్నాభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సోమవారం ఆలయానికి భక్తులు తాకిడి వారవారనికి పెరుగుతోందని చెప్పారు.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లిలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం సోమవారం రోజు ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా పడాల నరేష్, కార్యదర్శిగా నరేష్ ఎన్నికయ్యారు. మామిడిపల్లి వీడీసీ సభ్యులుగా శ్యామ్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిజామాబాద్ యువజన జిల్లా అధ్యక్షులు, బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు ముదిరాజ్ ను సన్మానించిన కార్యవర్గం సభ్యులు. ఈ కార్యక్రమంలో కుమార్ ముదిరాజ్, ప్రసాద్, నవీన్, శ్రావణ్, మహేష్, గంగారాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో ఘనంగా రంజాన్ వేడుకలు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని సోమవారం ఉదయం గ్రామ చివరన కిర్గుల్ వెళ్లే రహదారి పక్కన ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి అనంతరం ఒకరికి ఒకరు అలింగణం చేసుకుంటూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం బంధుమిత్రులకు స్నేహితులకు ఇతర మతానికి చెందిన స్నేహితులకు ఇంటికి ఆహ్వానం పలికి విందు భోజనం అందజేసి తేనేటి విందు ఇచ్చారు. రంజాన్ పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల అనంతరం కొత్వాల్ గల్లీ, రవీంద్రపూర్, శారదా నగర్, ఉప్పుకుంట కాలనీ లలో ముస్లిం సోదరుల ఇంటికెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ మమ్మాయి రమేష్, నాయకులు సంజీవ్ రావు దేశాయ్, హౌగిరి రావు దేశాయ్, బలగం దేవేందర్ , కాల్వ రాందాస్, ఇతర ముస్లిం సోదరులు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం



**చట్టం, కొల్చారం :** కొల్చారం మండలం పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని పుర వీధుల గుండా డప్పు చప్పుల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం వెంకటాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ నెల్లికిష్టయ్య మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అలాగేవెంకటాపూర్ గ్రామ ప్రజలుకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. రంగు రంగుల పూలతో రథాన్ని అందంగా అలంకరించి ఉత్సవ విగ్రహాలను రతంలో ఉంచి పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు డాన్సులు వేస్తూ ఎంతో సంతోషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**చట్టం, భైంసా :** ముధోల్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల, గ్రామాల ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ ముధోల్ నియోజకవర్గం పవిత్ర రంజాన్ మాస పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నారాయణరావు పటేల్ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా ముధోల్ నియోజకవర్గంలోని ముస్లింలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం పవిత్ర గ్రంథం ఖురాన్ ఆవిర్భావ మాసంగా రంజాన్ పండుగ ను ముస్లింలు అత్యంత సంప్రదాయ బద్ధంగా ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తు అంతకుముందు బైంసా పట్టణ గడ్డం మాకు సమీపంలో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు అనంతరం కులమత బేధం తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఆలింగణం చేసుకుంటూ ఒకరినొకరు అనంతరం హిందూ బంధువులకు స్నేహితులకు తమ ఇంటికి ఆహ్వానం పలికి తేనీటి విందును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు హిందూ ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చట్టం నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సీనియర్ పత్రిక విలేఖరి గుర్రపు వెంకటేశం ను సోమవారం నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పరామర్శించారు. గుర్రపు వెంకటేశం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ బాదిత కుటుంబం సందర్శించి రోడ్డు ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని వెంకటేశం త్వరగా పూర్తిగా కోలుకుని, ఆరోగ్యంగా తిరిగి సాధారణ జీవనానికి రావాలని ఆకాంక్షించారు. దీంతో గుర్రపు వెంకటేశం మాట్లాడుతూ..నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలే మల్లికార్జున్ రోడ్డు ప్రమాద సంఘటన తెలుసుకుని పరామర్శించడం నిజంగా అభినందనీయం. నాయకులు తమ ప్రజల సంక్షేమం కోసం ఇలానే ముందుండి సహాయాన్ని అందించాలని కోరారు.

# ప్రజలు, విక్రేతలకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు

- రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు టెండర్ పూర్తి
- వేములవాడ జనాభా కనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజలు, విక్రేతలకు సౌకర్యంగా ఉండేలా వేములవాడలో వీధి విక్రయ మార్కెట్ జోన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్ పనులకు, 56 లక్షల 50 వేల రూపాయలతో పట్టణంలోని 11,12 వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులోకి బైపాస్ రోడ్డులో కూరగాయల మార్కెట్లో రూ. 80 లక్షలతో 68 కూరగాయల స్టాల్స్ నిర్మిస్తున్నావని తెలిపారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో ప్రజలు, మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తున్న వారి కోరిక మేరకు నూతన నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు. ఎండాకాలం, వర్షాకాలం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉన్న విధంగా స్టాల్స్ నిర్మిస్తున్నామని విప్ తెలిపారు. వేములవాడలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణాల సముదాయాలు, మార్కెట్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ.56 లక్షలతో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో ఉన్న 28 వార్డుల్లో ప్రతి వార్డులో రూ. 10 లక్షలతో కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను చేపడతామని పేర్కొన్నారు.

**భూసేకరణకు రూ.6 కోట్ల నిధులు...**

వేములవాడ పట్టణ ప్రజలతోపాటు రాజన్న భక్తులు సుదీర్ఘంగా ఎదురుచూస్తున్న మూడో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని వివరించారు.భూసేకరణకు రూ.6 కోట్ల నిధులు కేటాయించి కాంట్రాక్టర్లను ఒప్పించి పనులు ప్రారంభించామని తెలిపారు. రూ. 47 కోట్లతో రోడ్డు వెడల్పు చేయబోతున్నామని వివరించారు. రూ.76 కోట్లతో రాజన్న ఆలయ విస్తీర్ణకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది.. త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని విప్ వెల్లడించారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు. వేములవాడ పట్టణానికి కొత్త శోభను తీసుకురావడానికి కృషి చేస్తున్నానని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు, అలాగే జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. నిర్వాసితులకు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో మళ్ళీపోయిన 20 కొట్ల వీటీడీఏ నిధులను తిరిగి తెప్పించి బద్ది పోచమ్మ ఆలయం వద్ద పనులను చేపడుతున్నామని గుర్తు చేశారు. వేములవాడ పట్టణంలో జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తానని, అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్త శోభ సంతరించుకునేలా నూతన పార్క్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాస్య విగ్రహాన్ని త్వరలోనే ఆవిష్కరించబోతున్నామని ప్రకటించారు. మూల వాగులో గుడి చెరువులో మురుగునీరు కలవకుండా ఇప్పటికే పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. రూ.1 కోటి 50 లక్షలతో బస్తీ దవాఖాన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, 80 లక్షలతో తిప్పాపూర్ వెళ్లే రోడ్డుకు ట్రాక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందనీ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమ, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

- ఖురాన్ పవిత్ర గ్రంథం ఆవిర్భవించిన మాసం ప్రత్యేకమే "రంజాన్"
- మత సామరస్యానికి ప్రతీక.
- కఠోర ఉపవాసలతో ప్రత్యేక ప్రార్థనలు.



**చట్టం నిజాంసాగర్ :** పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన మాసం రంజాన్ ను ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా,భక్తి శ్రద్దలతో జరుపుకుంటారు. ముఖ్యంగా ఒక నెల రోజుల పాటు కఠోర ఉపవాసం పాటించి దాన ధర్మాలు చేస్తూ జరుపుకునే రంజాన్ పండగ ఆదివారం నెలవంక కనిపించడంతో నిజాంసాగర్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం సంతోషంగా జరుపుకున్నారు. ఈ పండగకు మరో పేరు ఈద్ ఉల్ ఫిత్ర గా పిలుస్తుంటారు. ఉదయాన్నే క్రొత్త దుస్తులు ధరించి ఈద్గా వద్దకు వెళ్లి పవిత్ర ప్రార్థనలు చేసిన అల్లాను ప్రత్యేక ప్రార్థనలతో కొలుస్తారు. చాంద్రమాన క్యాలెండర్ అనుసరించి ఇస్లామీయ క్యాలెండర్ తొమ్మిదవ నెల "రామదాన్" నెలను అత్యంత పవిత్రంగా కొలుస్తారు. దీనికి ప్రధాన కారణం దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే. క్రమ శిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయిక కల రంజాన్ పండగను చిన్న పిల్లలు ఎంతో సందడి చేస్తూ ఆలయ్ భలాయ్ చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ధనిక, బీద తారతమ్యం లేకుండా సహృదయంతో,సద్భావనలతో ఆలింగనం చేసుకుని ద్వేషాలన్ని సమసి ప్రేమ పూరిత భావం ఇనుమడింప జేసేవిధంగా ఆనందంతో పండగను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా మండలంలోని ముస్లిమేతర సోదరులు సైతం రంజాన్ పండగ నేపథ్యంలో ముస్లిం సోదరులకు ఆలయ్,బలాయ్ లతో ఆలింగనం చేసుకుని రంజాన్ పండగ శుభాకాంక్షలను తెలియజేశారు.

## ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ శుభాకాంక్షలు

- ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కూరపాటి అరుణ జ్యోతి.



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మండలం ఇసాపల్లి గ్రామంలో ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి.మహబూబ్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కూరపాటి అరుణ జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లిం సోదర సోదరీమణులకు ఎంతో ముఖ్యమైన పండుగని అన్నారు. ప్రేమ, కరుణ, ఐకమత్యం సందేశాలతో సేవాతత్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా అల్లా కరుణా కటాక్షాలు అందరిపైన ఉండాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం మైనారిటీ మండల అధ్యక్షుడు ఎండి మహబూబ్ మాట్లాడుతూ పిలవగానే మా ఇంటికి వచ్చి ఆదిత్యాన్ని స్వీకరించిన మా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ అక్కకు, పార్టీ నాయకులకు, ప్రత్యేక ధన్యవాదములు. మండల ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యు ఆర్ టి పి జిల్లా అధ్యక్షులు ఎర్ర రాకేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి భాగాయి శ్రీనివాస్, ఓబిసి జిల్లా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా ఉపాధ్యక్షురాలు లలిత, ఇసపెల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ నల్ల కుర్తాలో నిరసన




- ఈద్గాహ్ కి చేరిన బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్
- స్వాతంత్ర్య భారత దేశంలో అందరూ సామానులే

**చట్టం, బోథ్ :** కేంద్ర ప్రభుత్వం మోడీ 3.0లో భాగంగా ఆగస్టు 8 2024 న పార్లమెంటులో ముస్లింలకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ ఈరోజు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మజర్ నల్ల కుర్త ధరించి తన కుటుంబ సభ్యులకు నల్ల బ్యాచిలు కట్టి రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాహ్ కి చేరారు. ఈ సందర్భంగా మజర్ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులపై మోడీ కావాలని కుట్ర చేస్తున్నారని అనేక పార్టీలు వ్యతిరేకిస్తున్న పట్టించుకోకుండా ముస్లిం వారిని భంగం కలిగించేలా బిల్లును ప్రవేశ పెట్టడం దుర్మార్గపు చర్య అని ముసల్మాన్ చట్టం 1923 మరియు వక్ఫ్ చట్టం 1995 ను సవరించాలని చూస్తున్న మోడీ 3.0 ప్రభుత్వంమై మండిపడ్డారు. ఈ బిల్లుతో మత కల్లోలాలు సృష్టించబడతాయని దేశం, రాష్ట్రాల్లో అనవసరమైన అల్లర్లు జరుగుతాయని స్వాతంత్ర్య భారత దేశంలో అందరూ సామానులే అని కాబట్టి బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పంచాయతీరాజ్ సహాయక ఇంజనీర్ సేవలు మరువలేము

- నిస్వార్థంగా గ్రామీణ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారు.
- నిజాంసాగర్ మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్.



**చట్టం నిజాంసాగర్ :**పిట్లం పంచాయతీరాజ్ సహాయక ఇంజనీర్ తొంట మొగులయ్య సేవలు మరువలేమని, నిస్వార్థంగా గ్రామీణ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని నిజాంసాగర్ మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. సోమవారం పదవీ విరమణ పొందుతున్న పిట్లం పంచాయతీరాజ్ సహాయక ఇంజనీర్ తొంట మొగులయ్య వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. పదవీ విరమణ పొందుతున్న తొంట మొగులయ్య గురించి మాట్లాడటం నాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు.ఆయన తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసి, నిస్వార్థంగా పని చేసి, గ్రామీణ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని కొనియాడారు. సంస్థలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, నైపుణ్యం అందరికీ ఆదర్శప్రాయమైనవని అన్నారు. ఎన్నో గ్రామాలకు రహదారులు, నీటి సరఫరా, పారిశుధ్యం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన కృషి అపారమైనదని, ఆయన కృషి వల్ల అనేక గ్రామాలు అభివృద్ధి చెంది, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందాయని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి పదవీ విరమణ పొందుతున్నా, ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన అనుభవం, మార్గదర్శనం మాకు అందాలని ఆశిస్తూ, ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలి అని కోరుకున్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్

- ఎల్లారెడ్డిలో ఘనంగా రంజాన్ వేడుకలు
- ముస్లిం సోదరులతో కిక్కిరిసిన ఈద్గా



**చట్టం ఎల్లారెడ్డి:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ వేడుకలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలను, ముస్లిం సోదరులను కలిసి ఆలింగనం తీసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆహ్వానం మేరకు పలు ముస్లిం సోదరుల నివాసాలకు వెళ్లి ఆతిద్యం స్వీకరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ.. నెల రోజులు ఉపవాస దీక్షలు భక్తితో చేశామన్నారు. ఇవాళ కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు. ఒకరినొకరు ఆలింగనం తీసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నామన్నారు.

## చెరువుల్లో గుంతలు ఉన్న చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

- అధికారులకు చరవాణి ద్వారా తెలియజేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్



**చట్టం ఎల్లారెడ్డి:** చెరువుల్లో గుంతల్లు ఉన్న చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ఎమ్మెల్యే మదన్ మోహన్ అధికారులకు చరవాణి ద్వారా తెలియజేశారు. సోమవారం ఎల్లారెడ్డి మండలం వెంకటాపూర్ గ్రామంలో చెరువులో మునిగి నలుగురు చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడం చాలా బాధాకరమన్నారు, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. తల్లి మౌనికతో కలిసి ముగ్గురు పిల్లలు చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లారని అనంతరం పిల్లలు స్నానము చేసేందుకు చెరువులో దిగారని చెరువు లోపలికి వెళ్తూ గుంతలో పడ్డారని, అది గమనించిన పినతల్లి కూడా లోపలికి వెళ్లి నీట మునిగిందని చీకటి అయిన గాని నలుగురు ఇంటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లి చూడగా దూస్తులు కనిపించాయన్నారు. కొద్దీ సేపటి తర్వాత వినయ్ మృతదేహం నీటిపై తేలగా మిగతా వారికోసం గాలించగా మిగతా ముగ్గురి మృతదేహాలు కూడా లభ్యమాయ్యాయని సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ కి తెలియజేశారు. ఎమ్మెల్యే మదన్మోహన్ ఇట్టి ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురిని కోల్పోవడం అనేది అత్యంత బాధాకరమైన విషయమన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ నల్ల పోచమ్మ దేవి బోనాలు

- పాల్గొన్న ఎమ్మెల్యే మదన్మోహన్



**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డి పెట్ మండలం గోపాల్పేట్ టౌన్ నందు అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ నల్ల పోచమ్మ దేవి బోనాలు, బోనం ఎత్తుకుని అమ్మవారిని దర్శించుకొని ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ అమ్మవారిని కోరుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని భావించి హై మాక్స్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ వై వి పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోండి

- **జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ కిషోర్ కుమార్**

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2 లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి



శ్రీనివాస్, మైనార్టీ అధికారి మోహన్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పని మడమ తిప్పని మహానేత....

- **ప్రజా సేవే ఆయన మార్గం.**
- **ప్రజాశ్రేయస్సే ఆయన లక్ష్యం.**
- **ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్**



**చట్టం, బైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ ఆయా గ్రామాల్లో నిధులు మంజూరు చేయగా గ్రామ ప్రజలు ఈ సందర్భంగా మాట్లాడుతూ మీరు రాకతో చీకట్లో ఉన్న మేము విలువలకు వచ్చామని కొందరు తమ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన మొదటి సంవత్సర దశలోనే నియోజకవర్గానికి ఇచ్చిన హామీని మొట్ట మొదటిసారి ఆయన నియోజకవర్గ రైతులకు పాణది రోడ్ల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అన్ని గ్రామాల్లో పాణది రోడ్లు, (చేనులోకి వెళ్లే దార్లు) ప్రభుత్వంతో కొట్లాడి, పోరాడి, మంజూరు చేస్తానాని మాట ఇచ్చి మడమ తిప్పనీ జననాయకు పవార్ రామారావు పటేల్ నియోజకవర్గంలోనే మొట్ట మొదటిగా కుంటాల మండలంలోని పెంచికల్ పాడ్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధులు (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా 15 లక్షల నిధులను మంజూరు చేయించి దాదాపు 500 మీటర్ల సీసీ రోడ్ పనులను స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ఆద్వర్యంలో పది కాలలు చిరస్మరణీయంగా గుర్తుండేలా రోడ్డు పనులు చేపడుతున్న గ్రామస్థులు ఎమ్మెల్యే కు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందూర్ మల్లికార్జున దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష

- **రామయ్య కల్యానానికి నిజామాబాద్ నలుదిశల నుండి తలంబ్రాలు -**
- **తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారం చుట్టిన రామకోటి రామరాజు -**



**చట్టం ప్రతినిధి, సిద్దిపేట (దుబ్బాక) :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని రామకోటి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు పిలుపు మేరకు భద్రాచల సీతారాముల కల్యానానికి నిజామాబాద్ జిల్లా నలు మూలల నుండి వందలాది భక్తులు కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని గోటితో వడ్లను ఓలిచి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు అందజేస్తున్నారు. అందులో భాగంగా ఇందూర్ లోని మల్లికార్జున దేవాలయంలో సోమవారం నాడు భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. గోటి తలంబ్రాల్లో పాల్గొనడం ఇది రెండోసారి అని సంతోశాన్ని వ్యక్తం చేశారు. మేము వెళ్ళలేకున్నా మేము ఓలిచిన తలంబ్రాలు రామయ్య కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యమో అని భక్తులు ఆనందాన్ని తెలియజేశారు.

## రంజాన్ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో, గ్రామ మైనార్టీ సోదరులు గ్రామ సమీపంలోని ఈద్గా వద్ద ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఉండి నేడు పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరినొకరు అలైబలై చేసుకొని రంజాన్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నారు అనంతరం మైనార్టీ సోదరులకు గ్రామ ప్రజాప్రతినిధులు ఈద్గా వద్దకు చేరుకొని, మైనార్టీ సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ప్రతి ఒక్కరితో, తలైబలై తీసుకొని, ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, మైనార్టీ సదర్ ఖలీల్, మైనార్టీ పెద్దలు యువకులు, మాజీ ఎంపిటిసి కంది మల్లేష్, నాయకులు నర్సింలు గౌడ్, టి సాయిలు, తదితరులు ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.


## కుస్తీ పోటీలో పాల్గొన్న మల్ల యోధులు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో, సోమవారం రోజు, ఉగాది పండుగ పురస్కరించుకొని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో, కుస్తీ పోటీలు నిర్వహించారు, ఈ కుస్తీ పోటీలకు, మల్లయోధులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, పెద్దకాపు అయినల లచ్చయ్య, గ్రామ కమిటీ చైర్మన్ కంది మల్లేష్, గ్రామ కమిటీ వైస్ చైర్మన్ భోదనం సాయిలు, పెద్ద గౌడ్ , రామా గౌడ్, కారోబరి రతన్ ,గ్రామ పెద్దలు, యువకులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

## రాఘవేంద్ర నర్సింగ్ హోమ్ లో వైద్యం వికటించి వ్యక్తి మృతి

- **ఆసుపత్రిలో డెడ్ బాడీ ఉంచి ..**
- **న్యాయం చేయాలంటూ కుటింబికుల ఆందోళన ..**



**చట్టం, తూప్రాన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ లో గల శ్రీ రాఘవేంద్ర నర్సింగ్ హోమ్ లో వైద్యం వికటించి శివంపేట్ గ్రామానికి చెందిన చిప్ప యాదగిరి 45 మృతి చెందాడు. యాదగిరి కి కడుపునొప్పి రావడంతో శనివారం రాత్రి తూప్రాన్ లోని శ్రీ రాఘవేంద్ర నర్సింగ్ హోమ్ హాస్పిటల్ కు తీసుకువచ్చారు. హాస్పిటల్ లో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో డాక్టర్ ఇచ్చిన సలహా మేరకు అక్కడ అందుబాటులో ఉన్న కాంపౌండర్ ఇచ్చిన మందుల వల్ల యాదగిరి కి వైద్యం వికటించి కడుపు ఉబ్బి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. యాదగిరి మృతదేహాన్నీ శ్రీ రాఘవేంద్ర నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో సుమారు 3 గంటలు ఉంచి న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం పోయిందని న్యాయం చేయాలని వేడుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## జిల్లాలో శాంతియుతంగా రంజాన్ వేడుకలు

- **జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల వెల్లడి**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు బైంసా పట్టణంలో అదేవిధంగా ఖానాపూర్ కడెం, దస్తురాబాద్, సోన్ సారంగాపూర్, లోకేశ్వరం, కుంటాల, కుబీర్, తాండూర్, ముధోల్, బాసర తదితర మండల గ్రామ ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టి సోమవారం దీక్ష లను వదిలి తమతమ గ్రామ చివరన గల ఇటుక వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి కొందరు ప్రార్థనలు చేసి ఇంటికి వచ్చేటప్పుడు పేదవారికి డబ్బులు నూతన వస్త్రాలు దానం చేస్తూ వచ్చి అనంతరం ఆప్యాయత అనురాగాలతో ప్రేమ గల హిందూ బంధువులకు తమ ఇంటి వద్దకు ఆహ్వానం పలికి తేనీటి విందును అందించారు ఈ నేపథ్యంలో బైంసా జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిలతో పాటు అడిషనల్ ఎస్పీ బైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ భారీ పోలీసు బందు బస్సులు చేపట్టారు ఎటువంటి అవాంఛన్య సంఘటనలు జరగకుండా ఈద్గా పెద్ద మసీదు వద్ద భారీ బందోబస్తును నిర్వహించి శాంతియుతంగా రంజాన్ వేడుకలు మూసి వరకు ప్రత్యేక సీసీ కెమెరాల మధ్య నిఘాయుడను ఉంచుతూ ప్రశాంత వాతావరణంలో సోదర భావంతో అందరూ ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ కులమతాలకు అతీతంగా భవ్య దివ్య పండుగ వేడుకను జరుపుకున్నారు నిర్మల్, బైంసా పట్టణాల్లో ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ప్రక్రియను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పరిశీలించారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నిర్మల్ జిల్లాలో అన్ని ఈద్గా ల వద్ద ప్రశాంతంగా ముగిసిన పవిత్ర ప్రార్థనల వద్ద భారీ పోలీసు బందోబస్తు చేపట్టారు.రంజాన్ పర్వదినాన నిర్మల్ పట్టణ బైంసా పట్టణ ఈద్గాలను నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఉదయం నుండి ప్రార్థనలు అయ్యేవరకు అక్కడే ఉండి, ప్రార్థనలు అయ్యాక ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమీక్షించారు. ఈ సందర్భంగా ఇట్టి బందోబస్తు లను ప్రశాంతంగా ముగించి జిల్లా పోలీస్ అధికారులకు పోలీస్ సిబ్బంది కి జిల్లా ఎస్పీ ప్రశంసించారు.

## బాసర బస్టాండులో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం




**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసరలో బస్సు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని సమస్యలపై బైంసా డిపో మేనేజర్ హరిప్రసాద్ సోమవారం బస్టాండు సరిహద్దు బస్టాండ్ లో గల సమస్యలను అడిగి తెలుసుకుని త్వరలోనే బస్టాండ్ లో నెలకొన్న సమస్యలను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాసర ఆలయానికి ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు పోతుంటారు. ఈ నేపథ్యంలో వర్షాకాలం వస్తే బస్టాండ్ ముందర చినుకు పడితే చిత్తడిగా మారుతుంది. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల్లో అక్కడ పూర్తిగా సిసి వేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తెలంగాణ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి బస్సులు వచ్చే విధంగా చూస్తామని భక్తులకు కూడా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వే చేపట్టామని వాటిపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్, చంద్ర శేఖర్, లింగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో ప్రశాంతంగా రంజాన్ వేడుకలు




**చట్టం, బాసర;** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో సోమవారం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని 40 రోజులు ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేపట్టగా సోమవారం చివరి రోజు సందర్భంగా తమ ఉపవాస దీక్షలను విరమించారుఅంతకుముందు గ్రామ చివరన గల కీర్థల్ వెళ్లి రహదారి పక్కన ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టగా అనంతరం నేరుగా మసీదులో ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ హిందూ బంధువులకు స్నేహితులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ ఇంటికి ఆహ్వానం పలికి తేనీటి విందును అందజేశారు ఈ నేపథ్యంలో ముస్లింసోదర,సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన హిందూ సోదరులు స్నేహితులు గ్రామస్తులు ఈ పవిత్రమైన రోజున,మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా, సుఖసంతోషాలతో గడపాలని,మీ జీవితాలు ఆయురారోగ్యాలతో, శాంతి,సమృద్ధులతో కళకళలాడాలని హృదయపూర్వకంగా కోరుకున్నారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మమ్మాయి రమేష్ ముస్లిం సోదరులకు తెలిపారు ఈ సందర్భంగా బాసర పోలీస్ సిబ్బంది ఇదిగో వద్ద గ్రామంలో గల ప్రతి మసీదు వద్ద భారీ బందోబస్తు చేపట్టి ఎటువంటి అంచనా సంఘటనలు జరగకుండా శాంతియుతంగా రంజాన్ వేడుకలు జరిగాయని బాసర ఎస్సై గణేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు ఎల్లప్పుడూ స్నేహభావంతో, పరస్పర సహకారంతో మెలిగి, సమాజంలో శాంతి, సౌహార్ధ్రాన్ని నెలకొల్పేందుకు కృషి చేయాలని బాసర ఎస్సై.గణేష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు హిందూ బంధువులకు తమ స్నేహితులకు ఇంటికి ఆహ్వానం పలికి తేనీటి విందును అందించారు. ఈ రంజాన్ వేడుకల్లో భాగంగా బాసర మాధ్య సర్పంచ్ రావు, మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ బలగం దేవేందర్, మాజీ సర్పంచ్ మమ్మాయి రమేష్, నాన్నం నరసయ్య, భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ లోక్ సభ స్పీకర్ శ్రీమతి మీరా కుమారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**చట్టం జుక్కల్;** సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి కుమార్తె మాజీ లోక్ సభ స్పీకర్ శ్రీమతి మీరా కుమారి జన్మదినం సందర్భంగా.. సోమవారం రోజు ఢిల్లీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఎమ్మెల్యే వెంట చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్ గారు కూడా ఉన్నారు..

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చట్టం ,నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ నియోజకవర్గ మండలాలు నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్, మామడ, లక్ష్మణ్ చందా, సొన్, సారంగాపూర్, నర్సాపూర్, దిలవార్పూర్ మండలాలకు చెందిన 137 లబ్ధిదారులకు రూ. 45 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం సంబంధిత లబ్ధిదారులకు బీజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో విచారణ జరిపించాలని



**చట్టం ఎల్లారెడ్డి:** ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో విచారణ జరిపించాలని చర్చి కాపరుల ఆధ్వర్యంలో జప్తి జాన్కంపల్లి గ్రామంలోని హోసన్న మందిరం పాస్టర్ రవి అన్నారు. ఈ సంధ్బంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ రవి మాట్లాడుతూ.. దైవ సేవకులపైన దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని, దేశంలో అందరూ సోదర సమానత్వంతో కలిసిమెలిసి ఉంటున్న తరుణంలో హత్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యవ్యవస్థను విచ్ఛిన్నం చేయడమేనన్నారు. స్వేచ్ఛా, స్వతంత్రాలకు కొంతమంది అవరోధం కలిగిస్తున్నారని అలాంటి వారి వలన లౌకిక భారతదేశ ప్రతిష్ట దెబ్బతింటుందని ప్రభుత్వం ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం విచారణ వేగవంతం చేసి పోస్టుమార్టం రిపోర్టు వెల్లడించాలని సీబీఐ విచారణకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జాప్తీ జాన్కంపల్లి సంఘవిశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ లోక్ సభ స్పీకర్ కు జన్మదిన శుభకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



**చట్టం నిజాంసాగర్ :** సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మాజీ లోక్ సభ స్పీకర్ మీరా కుమారి జన్మదినాన్ని పురస్కరించుకుని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఢిల్లీలోని మీరా కుమారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్ ఉన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యదర్శిని పరామర్శించిన మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్



**చట్టం నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామానికి చెందిన ద్యానబోయిన గంగారం గుండెసమస్య తో బాధపడుతూ ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగిన సంగతి తెలుసుకున్న నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పరామర్శించారు. వేసవి తాపం కారణంగా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న వేళ, ఆయన త్వరగా కోలుకోవాలని మనసారా ఆకాంక్షించారు. భయ పడవద్దని పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామ పంచాయితి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గంగారం త్వరగా కోలుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

## కోటి తలంబ్రాల దీక్షలో మాజీ సర్పంచ్ రాములుగౌడ్ దంపతులు

- **గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేత**
- **ప్రతి ఇంటిలో కోటి తలంబ్రాలు దీక్ష ఓ యజ్ఞంలా జరుగుతుంది**



**చట్టం ప్రతినిధి, సిద్దిపేట (దుబ్బాక) :** భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో సోమవారం నాడు సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్ దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్ దంపతులు మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల కల్యానానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ దైవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## జై బాబు జై భీమ్ జై సంపిధాన్



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలోని జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మోస్రా మండల కోఆర్డినేటర్ అంతిరెడ్డి విజయపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మోస్రా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తిమీర కార్ లక్ష్మణ్, రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు పిట్ల శ్రీరాములు, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు తోటరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరినారాయణ, చింతకుంట మాజీ సర్పంచ్ విమల లింగయ్య, తిమ్మాపూర్ శ్రీకాంత్, ఎడ్ల పోతిరెడ్డి, సైనాపురం నరసారెడ్డి, శివకుమార్, వైగంగారాం, గోవూరు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ సాయ గౌడ్, ఇరాపురం గంగాధర్, శివకుమార్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ డీసీసీబీ చైర్మన్



**చట్టం న్యూస్ మోస్రా / వర్ని :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గ పరిధిలో పలువురు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా కోటగిరి మండల కేంద్రంలోని మైనారిటీ సోదరులు జుబేర్ ఆహ్వానం మేరకు ఇంటికి వెళ్ళి వారి ఆతిథ్యాన్ని స్వీకరించి కుటుంబ సభ్యులకు పోచారం భాస్కర్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిదులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మైనారిటీ నాయకుడు ఖలీల్ సెట్ ఇంటికి వెళ్లి రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో. బిచ్కుంద మండల. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. దర్పల్. గంగాధర్. కాంగ్రెస్ పార్టీ బిచ్కుంద టౌన్ అధ్యక్షులు. సోహెల్ సెట్ కార్. సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు. సురేష్ అన్న. మున్నూరు కాపు సంఘం బిచ్కుంద టౌన్ అధ్యక్షులు. సాయిని. అశోక్. బంజారా సేవా సంఘం. నియోజకవర్గ నాయకులు. నౌషా నాయక్. దళిత సంఘం నాయకులు. బొగడ మీది. సాయిలు. గోపనపల్లి. సీమ. గంగారం సార్. బీసీ సంఘం నాయకులు తదితరులు రంజాన్ శుభాకాంక్షలు మైనార్టీ సోదరులందరికీ తెలిపినారు.

## రంజాన్ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో, గ్రామ మైనార్టీ సోదరులు గ్రామ సమీపంలోని ఈద్గా వద్ద ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఉండి నేడు పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరినొకరు అలైబలై చేసుకొని రంజాన్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నారు అనంతరం మైనార్టీ సోదరులకు గ్రామ ప్రజాప్రతినిధులు ఈద్గా వద్దకు చేరుకొని, మైనార్టీ సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ప్రతి ఒక్కరితో, తలైబలై తీసుకొని, ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ సదర్ ఖలీల్, మైనార్టీ పెద్దలు యువకులు, మాజీ సర్పంచ్ అరిగేసాయిలు, మాజీ ఎంపిటిసి కంది మల్లేష్, నాయకులు నర్సింలు గౌడ్, టి సాయిలు, తదితరులు ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హిందూ ధర్మం పంచాంగం ఆవిష్కరించిన సొసైటీ చైర్మన్




**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం పుల్కల్ సొసైటీ చైర్మన్ పట్లోళ్ల రామకృష్ణారెడ్డి మరియు వెంకన్న పటేల్ మాజీ సొసైటీ చైర్మన్ చేతుల మీదుగా సోమవారం హిందూ ధర్మం పంచాంగం ఆవిష్కరించడం అయినది. ఈ కార్యక్రమంలో టీవీ 5 ప్రతినిధి శంకర్ పటేల్, లక్ష్మణ్ పటేల్,మరియు పుల్కల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పాత్లావత్ గట్ట్యా నాయక్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** సోమవారం నాడు పరిగిలో పలు చోట్ల మైనార్టీ సోదరులను కలిసి నియోజకవర్గ ముస్లిం సోదరులందరికి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని మతాలను సమానంగా చూసేదే భారత దేశం కులామతాలు లేకుండా అందరికి సమాన హక్కులు కలిపించింది భారత రాజ్యాంగం కాబట్టి అందరు సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని సుఖస్యాంతులతో ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, బీఎంపీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మంచనపల్లి శ్రీనివాస్, పరిగి డిప్యూట్ సద్దర్ మహమ్మద్ రఫీ, మైనారిటీ నాయకులు ఉస్మాన్, బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డిమార్ట్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం






**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ రోడ్ పై డిమార్ట్ ఎదురుగా ఘోరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక కారు మొత్తం నుజ్జు నుజ్జు అయింది. ప్రమాదంలో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి సరిగ్గా ఒక గంట తర్వాత కూడా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోలేదు,ఇట్టి ప్రమాదం స్థానికుల్లో ఆందోళనకు కారణమైంది, ఈ ప్రమాదం జరగడంతో డిమార్ట్ ప్రాంతంలో భారీ ట్రాఫిక్ అద్దంకి ఏర్పడింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎలక్ట్రీసిటి, ఇతర రక్షణ అధికారుల నుంచి తక్షణ స్పందన కోసం స్థానికులు వేచి చూస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## షబ్బీర్ అలీకి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ బాలు



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్ లు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో ఉన్నత పదవిని పొందాలని,ప్రజల శ్రేయస్సు కోసం మరింతగా కృషి చేసే శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు.

## మల్లిఖార్జున స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**చట్టం నేరడిగొండ ::** ఇచ్చోడ మండలంలోని కాకతీయుల కాలం నాటి కొన్ని వేల సంవత్సరాల పురాతన స్వయంభూగా వెలిసిన శివాలయం సిరిచెల్మ మల్లిఖార్జున స్వామి ఆలయన్నీ దేవాదాయ శాఖ అధికారులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం 5 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ప్రణాళిక ఏవిందగా చేయాల అనేది స్థానిక ప్రజలతోపాటు అధికారులతో చర్చించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా ఏర్పాటు చేసిన మినీ ఫంగ్షన్ హాల్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. రాబోయే రోజుల్లో సిరిచెల్మ గ్రామానికి ఇచ్చోడ నుండి సిరిచెల్మ వరకు 40 కోట్లతో డబుల్ రోడ్డు పనులు కూడా చేపడతామని అన్నారు దీనితో పాటు సిరిచెల్మ నుండి పెంబి రోడ్డు కూడా నిర్మించే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు సిరిచెల్మ గ్రామానికి భక్తి ఆధ్యాత్మికనికి నిలయంగా మరుస్తానీ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు గ్రామస్తులు, ఆలయాల కమిటీ సభ్యులు అభిమానులు తదితరులు ఉన్నారు..

# ఆర్ యు వి పథకంలో ఎక్కువమంది దరఖాస్తు చేసుకోవాలి

- **యువతకు అధికారులు ప్రోత్సహించాలి**




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షలలోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ అభివృద్ధి అధికారి మల్లేశం, డి టీ డి ఓ కమలాకర్ రెడ్డి, డి పి ఓ జయసుధ, బీసీ ఉపేందర్, హనుమంతు రావు, మహేశ్వర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి సహకరిస్తా

- **స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో గల స్థానిక మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మున్నూరుకాపు ప్రతి సంఘానికి అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని కొన్ని సంఘాలు పునర్నిర్మాణం కోసం నిధులు కేటాయించే విధంగా చూస్తానని సంఘ సభ్యులకు గ్రామస్తులకు రైతులకు వెల్లడించారు.గణేష్ నగర్ లో మున్నూరు కాపు సంఘ భవనం, ఫంక్షన్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే 20 ఏళ్ల పాటు గణేష్ నగర్ లోనే నివాసం ఉన్నాను. పుట్టి పెరిగిన గడ్డను మరువను అని అన్నారు. సంఘ అభివృద్ధికి దశలవారీగా నిధులు కేటాయిస్తాం అని ఎమ్మెల్యే తెలిపారు.భైంసా పట్టణంలోని గణేష్ నగర్ లో కాపు సంఘం ఆధ్వర్యంలో దాదాపు రూపాయల నిధులతో నిర్మించిన సంఘ భవనం, ఫంక్షన్ హాల్ ను ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రారంభించారు. సంఘంలో డబ్బులు లేకున్నా కమిటీ సభ్యులు అంతా కలిసి పెద్ద మొత్తంలో డబ్బు పోగు చేసి, నియోజకవర్గంలో ఎక్కడలేని విధంగా సంఘ భవనం ఫంక్షన్ హాల్ ను నిర్మించడం అభినందనీయమని ఆయన అన్నారు. తనకు గణేష్ నగర్ అంటే తన పుట్టిన గడ్డకంటే ఎక్కువగా అభిమానిస్తానని, తన బాల్యమంతా ఇక్కడే గడిసిందని అన్నారు. 10 లక్షల రూపాయల ఎంపి నిధులు ప్రస్తుతం ఇవ్వనున్నట్లు చెప్పారు. వచ్చే సంవత్సరం మరికొన్ని నిధులు ఇస్తానన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ ప్రముఖులు, ఆయా పార్టీ ల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.pని గణేష్ నగర్ లో కాపు సంఘం ఆధ్వర్యంలో దాదాపు రూపాయల నిధులతో నిర్మించిన సంఘ భవనం, ఫంక్షన్ హాల్ ను ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రారంభించారు. సంఘంలో డబ్బులు లేకున్నా కమిటీ సభ్యులు అంతా కలిసి పెద్ద మొత్తంలో డబ్బు పోగు చేసి, నియోజకవర్గంలో ఎక్కడలేని విధంగా సంఘ భవనం ఫంక్షన్ హాల్ ను నిర్మించడం అభినందనీయమని ఆయన అన్నారు. తనకు గణేష్ నగర్ అంటే తన పుట్టిన గడ్డకంటే ఎక్కువగా అభిమానిస్తానని, తన బాల్యమంతా ఇక్కడే గడిసిందని అన్నారు. 10 లక్షల రూపాయల ఎంపి నిధులు ప్రస్తుతం ఇవ్వనున్నట్లు చెప్పారు. వచ్చే సంవత్సరం మరికొన్ని నిధులు ఇస్తానన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ ప్రముఖులు, ఆయా పార్టీ ల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో డాల్ఫిన్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్ ప్రారంభం



**చట్టం, హయత్ నగర్:** హయత్‌నగర్ కుంట్లూరు సమీపంలో డాల్ఫిన్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. మహేందర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, హయత్‌నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్, కొలన్ శివారెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోలన్ నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ..హైదరాబాద్ నగర పరిసరాల్లో ఆధునిక స్విమ్మింగ్ పూల్‌ల సంఖ్య పెరుగుతుండటం హర్షణీయమన్నారు. నగరంలో గ్రీన్ స్పేస్‌లు, క్రీడా వసతులు పెంచడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, యువత ఈతలో నైపుణ్యం సాధించేందుకు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీలు ఎదుర్కొనేలా ప్రోత్సహించేందుకు ఇలాంటి సదుపాయాలు అవసరమని పేర్కొన్నారు. స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈతపై ఆసక్తి కలిగిన వారందరికీ 5స్టార్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో కూడిన స్విమ్మింగ్ పూల్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. సీజనల్ కోర్సులతో పాటు ప్రొఫెషనల్ స్విమ్మింగ్ ట్రైనింగ్ కూడా అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రత్యేకంగా పిల్లలకు, మహిళలకు, వృద్ధులకు వేర్వేరు షెడ్యూల్‌లను రూపొందించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సాదు శ్రీనివాస్, కోలన్ శివారెడ్డి నగర్ కాలనీ కమిటీ సభ్యులు అధ్యక్షులు కోలన్ నరేందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు కోలన్ దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యదర్శి సిహెచ్ మహేష్, సహాయ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఐత రాజు రాజు,సహాయ కార్యదర్శి బి చంద్రయ్య, కోశాధికారి ,ఏ శివ నాయక్ లీగల్ అడ్వైజర్,నాగ భూషణం, కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, కేశవరెడ్డి శ్రీనివాస్,సురేందర్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, వెంకటేష్, లింగరాజు, నరసింహారావు,మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, సీనియర్ నాయకులు జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, అనిల్ కుమార్, నర్సింగ్, నరేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు,కాలనీవాసులు,పిల్లలు,కాలనీ కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, పిల్లలు పెద్ద ఎత్తున హాజరై స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించారు.

## శ్రీ గుండు మల్లన్న స్వామివారిని దర్శించుకొని ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తీర్మాలాపూర్ గ్రామంలోని శ్రీ స్వయంభూ గుండు మల్లన్న స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ను శాలువాతో సన్మానించి వేద ఆశీర్వచనాలు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం తీర్మాలాపూర్ పిడి రైతు పరస్పర సహాయ సహకార సంఘ నూతన భవనాన్ని మండల నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ హోదాల పదాదికారులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు. అనంతరం ధర్మారం మండలం పర్యటన ముగించుకొని ధర్మపురి వెళ్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మార్గమధ్యలో వెల్గటూర్ నుంచి రాయపట్నం వరకు గల ప్రధాన రహదారి పైన 4 కోట్ల రూపాయలతో జరుగుతున్న ప్యాచ్ వర్క్స్ పనులను పరిశీలించారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్యాచ్ వర్క్స్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, పనులు పూర్తి అయ్యేవరకు అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, ప్రజలకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు.

## "న్యాయవాదుల సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం..



**చట్టం, శంషాబాద్ :** ఇటీవల జరిగిన రాజేంద్రనగర్ కోర్టు న్యాయవాద సంఘానికి జరిగిన ఏన్నికలలో అధ్యక్షునిగా కాసోజు యాదగిరి, విజయం సాధించిన సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించిన సుల్తాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాజీ మల్కారం పిఏసిఎస్ చైర్మన్ కాసుల చంద్రశేఖర్ గౌడ్, వారి మిత్ర బృందం కరుణాకర్ గౌడ్, పిడికిరాల అశోక్ కుమార్ గౌడ్, నందరాజ్ గౌడ్ మామిడి శంకర్ గౌడ్, సన్మానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కాసుల చంద్రశేఖర్, మాట్లాడుతూ... న్యాయవాదుల సంక్షేమం కోసం అహోర్నిశలు కృషి చేయాలని, వారికి మౌలిక సదుపాయలు కల్పించాలని న్యాయవాదులకు ఎల్లప్పుడు అందుబాటు సేవలు అందించాలని అన్నారు.

## రంజాన్ పండగ రోజున ముస్లిం సోదరుల నమాజులు



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండల కేంద్రంలోని మండల ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు చేసి అల్లాను ప్రార్థిస్తారు. 40 రోజులు ఉపవాసాలు ఉండి ఆ దేవున్ని కొనిఆడతారు 40 రోజుల తర్వాత రంజాన్ పండగ రోజు అనగా సోమవారం ఉదయం 8:30 కు ఇదిగా దగ్గరికి వెళ్లి భక్తిశ్రద్ధలతో ఆ అల్లాని ప్రార్థిస్తూ పిల్లాపాపలు మరియు పాడిపంటలు ప్రతిదీ క్షేమంగా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటారు. అనంతరం ఆలైబలై తీసుకొని రంజాన్ ఈద్ ముబారక్ అని చేతిలో చేయి తీసుకొని వారు అల్లాను ప్రార్థించి తిరిగి సంవత్సరం అంతా కాపాడినందుకు ఆయనకు కృతజ్ఞతగా ముందు ఉన్న రోజులలో కూడా కాపాడాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సదర్ పెద మనుషులు కాజా మియా హైమద్ ఖురేషి రిపోర్టర్ నయీం భాయ్ నూరుద్దీన్ తాజుద్దీన్ ఖురేషి నాయక్ బై హమీద్ టెంట్ హౌస్ గఫర్ ఫోటో స్టూడియో సద్దాం ఇమ్రాన్ కరీం మెయిన్ ఖదీర్ జహీర్ పెయింట్ అర్జున్ షేక్ జాంగిర్ తాహెర్ బై షర్ఫుద్దీన్ పసి ఇంకా ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సమగ్రత, స్నేహభావానికి ప్రతీకగా కేపీ ఇంట్లో రంజాన్ వేడుకలు

- **రంజాన్ వేడుకలకు హాజరైన జర్నలిస్టులు, రాజకీయ ప్రముఖులు**



**చట్టం షాద్ నగర్ ప్రతినిధి: –** షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) ఇంట్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పలువురు జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు, మిత్ర బృందం సభ్యులు హాజరై, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఎల్. మోహన్ రెడ్డి, సిహెచ్. భూపాల్, రంగనాథ్, మెయిన్ స్ట్రీమ్ మీడియా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, రాఘవేందర్ గౌడ్, సరపు రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు భానుచందర్ గౌడ్, మారం చంద్రశేఖర్, టీవీ9 శివకుమార్, వి6 రాజేష్, బాల రాజేష్, మచ్చేందర్, ఆంజనేయులు గౌడ్, ప్రింట్ మీడియా జర్నలిస్టులు రాజశేఖర్ గౌడ్, దిశ రమేష్, శ్రీనయ్య, చట్టం దిర్శనం శంకర్, ధర్మపాల్, సురేందర్, సిటీ కేబుల్ రాకేష్, సాయి కుమార్, బైరమోని మహేష్, సురేష్, జగన్, అశోక్, అలాగే కొత్తూరు మండల రిపోర్టర్లు మధుసూదన్ గౌడ్, విష్ణు తదితరులు హాజరై, రంజాన్ శుభాకాంక్షలు అందజేశారు.

**ఈద్ ముబారక్..**

రంజాన్ ఈద్ సందర్భంగా పలువురు మిత్ర బృందం సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి, తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం కన్వీనర్ పినపాక ప్రభాకర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పటోళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నేత యాదవా చారి, మధురపురం మాజీ జెడ్పిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, బ్రిలియంట్ పాఠశాల అధినేత ప్రభాకర్ రెడ్డి, యువ నాయకులు గోటిక గోపాల్ రెడ్డి, జంగారీ రవి, జంగారి నరసింహ, మధు, టీఎన్జీవోస్ నేత మధురాపురం వెంకట్ రెడ్డి, తాలూక ప్రచార కార్యదర్శి శ్రీహరి, రైతు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శుక్రవర్ధన్ రెడ్డి, మల్లేష్ గౌడ్, ప్రదీప్, మామిడిపల్లి మాజీ ఎంపిటిసి మాధవి రవీందర్, జక్కు మాధవరెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొని పండుగ వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.రంజాన్ పండుగ సందర్భంగా మత సౌభ్రాతృత్వం, సామాజిక సమగ్రతను ప్రతిబింబిస్తూ, మిత్రులు పరస్పరం అభినందనలు తెలియజేసుకోవడం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేపీ కుటుంబ సభ్యులు హాజరైన ప్రతి ఒక్కరికి సాదర స్వాగతం పలికారు.

## అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ మర్ల ఆంజనేయులు డిమాండ్**
- **వేగవంతంగా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్**




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** దైవదర్శనానికి వెళ్లిన మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మర్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ లో అత్యాచారం కేసుకు సంబంధించి విషయాన్ని పోలీసుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆరు మంది నిందితులో అదుపులో ఉన్నట్టు పోలీసులు పేర్కొన్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వారి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. మహిళపై జరిగిన ఈ దారుణాన్ని తీవ్రంగా ఖండిస్తూ, నిందితులందరికీ కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. నిందితులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు, మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
మంగళవారం
01.04.2025


# మత సామరస్యానికి ప్రతీక... రంజాన్ పండుగ





**చట్టం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గర్లో ఉన్న ఈద్గా వద్ద పట్టణ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద నిర్వహించిన ముస్లింల ప్రత్యేక ప్రార్థనలో చెన్నూరు నియోజవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మదీనా మసీద్ ఇమామ్ ఎంతో భక్తి శ్రద్ధలతో నమాజ్ చదివి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ పండగ విశిష్టతను తెలియజేశారు. (ముస్లిం పర్సనల్ లా బోర్డు) ఆదేశానుసారం వక్ఫ్ బోర్డు వ్యతిరేక బిల్లుకు నిరసనగా ముస్లిం సోదరులు కుడి చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రత్యేక మత ప్రార్థనలో తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతేకాకుండా ఈద్గా వద్ద వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేద ముస్లింలకు దానధర్మాలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి నేతృత్వంలో పట్టణ ఎస్సై జి. రాజశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

**ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ...**

మత సామరస్యానికి ప్రతీకే రంజాన్ పండుగని, హిందూ ముస్లిం అనే సోదర భావంతో భిన్నత్వంలో ఏకత్వంగా ఉండేదే ముస్లిం సోదరులన్నారు. చెన్నూరు నియోజకవర్గ మైనార్టీ సంక్షేమ అభివృద్ధి కోసం కోటి 6 లక్షల రూపాయల నిధులతో పనులను ప్రారంభించామన్నారు. రానున్న రోజుల్లో మైనార్టీ సంక్షేమం కొరకు అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. వక్ఫ్ బోర్డు బిల్ రద్దు చేయడం కోసం తన తనయుడు గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ సమావేశాలో ప్రస్తావించాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఓడ్నాల శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, మైనార్టీ కమిటీ సభ్యులు అక్బర్ అలీ,ఆరీఫ్, యాకుబ్ అలీ, ఆర్.ఎంపీ వైద్యుడు సలీమ్, ఇమ్రాన్, తహేర్, గౌస్, మేరజ్, ఖాజా, అబ్బాస్, తాజ్, అఫ్జల్, వివిధ మసీదుల సదర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య



**చట్టం, తూప్రాన్:** కుటుంబ కలహాలతో వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తూప్రాన్ లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం తూప్రాన్ కు చెందిన దాసరి యాదగిరి, దాసరి ప్రవీణ భార్య భర్తల మధ్య వ్యవసాయ పొలం విషయంలో గొడవ పడి దాసరి యాదగిరి (47) తేదీ 30 న సాయంత్రం 4 గంటల సమయంలో ఇంట్లో నుండి వెళ్ళిపోయి స్థానిక మ్యాడక చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యాదగిరి కుటుంబ సభ్యులు వెతుకుతున్న క్రమంలో చెరువులో మృతదేహం లభ్యమైంది. మృతుడు యాదగిరి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు తూప్రాన్ ఎస్.ఐ శివానందం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఓగులాపూర్ సైలని బాబా దర్గాలో ప్రత్యేక పూజలను నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం / పరకాల ;** దామర మండలం ఒగులాపూర్ సైలని బాబా దర్గా వద్ద రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ముస్లిం సోదర సోదరీ మణులంతా రంజాన్ పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. రంజాన్ పండుగ మానవులకు మార్గదర్శకం అని,సత్యాన్ని తెలిపే ఉపదేశం అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.రాష్ట్ర ప్రజలు మరియు పరకాల నియోజకవర్గ ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ముస్లిం మైనారిటీలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మత సామరస్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.

# లక్ష్యాన్ని అధిగమించి ఆస్తిపన్ను వసూలు చేసిన మున్సిపాలిటీ



**చట్టం భీంగల్ :** 15వ ఆర్థిక సంఘం 2025 26 సంవత్సరానికి నిధులు పొందడానికి అర్హత సాధించిన జిల్లాలో మొదటి మున్సిపాలిటీగా భీంగల్ మున్సిపాలిటీ నిలిచిందని కమిషనర్ గోపు గంగాధర్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత ఆస్తి పన్ను లక్ష్యంపై 12.09% అధికంగా ఆస్తి పన్ను వసూలు చేయడం మూలంగా GSDP ప్రకారం 15 FC ఫైనాన్స్ నిధులు రావడానికి లక్ష్యాన్ని చేరుకోవడం జరిగింది. గత సంవత్సరం 20232024 ఆర్థిక సంవత్సరం 69% వసూలు చేయగా ప్రస్తుత సంవత్సరం 77% వసూలు చేయడానికి కృషి చేసిన ఆఫీస్ సిబ్బందికి మరియు వార్డ్ ఆఫీసర్లకు బిల్ కలెక్టర్ కు మరియు ఆస్తిపన్ను చెల్లించిన మరియు పట్టణ ప్రజలకు, కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది లు, శ్రీనివాస్, నవీన్, ఓంకార్, శ్రీధర్, మరియు మునిసిపల్ సిబ్బంది లు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాల లక్ష్యాన్ని పూర్తి చేసిన ఐకెపి



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలో ఇంద్ర కాంతి పథం ద్వారా బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాలు 100% శాతం జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు పూర్తి చేశామని ఏపీఎం చిన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024 2025 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ద్వారా 41 కోట్లు నాలుగు లక్షల 86 వేల రూపాయలు బ్యాంకు లింకేజీ కొరకు కేటాయించగా 41 కోట్లు 41 లక్షల నలభై రూపాయలు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇప్పించడం జరిగిందని మరియు మూడు కోట్ల రూపాయలు శ్రీనిధి కోసం కేటాయించగా మూడు కోట్ల రూపాయలు ఎస్ హెచ్ జి సభ్యులకు రుణలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, గ్రామ సంఘాల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, సిఏలు, అందరి సహకారంతో 100%శాతం బ్యాంకు లింకేజీ రుణాలు, మరియు శ్రీనిధి రుణాలు ఇప్పించడంతో ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేశామని తెలిపారు. రాబోయే 2025 2026 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజులు, శ్రీనిధి రుణాలు అధికంగా గ్రౌండ్ అయ్యే విధముగా గ్రామ సంఘాల పరిధిలోని ఎస్ హెచ్ జి గ్రూపుల సభ్యులకు అవగాహన కార్యక్రమం చేపట్టాలని కార్యాల సిబ్బందికి, సీఏలను ఆదేశించారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు




**చట్టం బాన్సువాడ :** బోర్లంగ్రామ ముస్లిం సోదరులకు కాంగ్రెస్ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సమరసానికి ప్రతీక రంజాన్ పండుగ అని కొనియాడారు 30 రోజులు ఉపవాస దీక్ష కఠినంగా చేసిఅల్లాను ప్రార్థించి అందరూ సుఖశాంతాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకుని హిందూ ముస్లిం భాయి భాయిగా పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏనుగు రవీందర్ రెడ్డి యువ సైన్యం పట్లోల దేవేందర్ రెడ్డి, హైమద్, మహబూబ్ హర్షద్,మంజూరు ఖాన్ నిసార్ మన్నే విట్టల్ పోతురాజు లింగం ఎర్రోళ్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల



**చట్టం భీంగల్ :** భీమ్‌గల్ మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన జడ్పీ కో ఆప్షన్ మెంబర్ యమ్ ఏ. మొయిజ్, ఏర్పాటు చేసిన రంజాన్ విందు వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆయన అనంతరం ఆయన ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ముందుగా ఆయనకు పూల బొక్కేతో స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే భీమ్‌గల్ మండల్ రూరల్ రిపోర్టర్ సయ్యద్ అత్తరుద్దీన్, పురాణీపేట్ గ్రామ నివాసంలో మొదటిసారి అత్తరుద్దీన్ ఇంటికి రావడంతో వారి తల్లి తండ్రి, మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ రంజాన్ నెల మాసం ముస్లిం సోదరులకు చాలా పవిత్రమైన మాసం అని ఈ మాసంలో ముస్లింలు సోదరీ సోదరులు పవిత్రంగా ఉపవాసంలో ఉంటారని తెలిపారు.అలాంటి పవిత్రమైన రంజాన్ మాసం పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య, మాజీ జెడ్పిటిసి చౌటుపల్లి రవి, సొసైటీ చైర్మన్ శివ సాయి నర్సయ్య, ఎంపీపీ ఆర్మూర్ మహేష్, వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బండ రామేశ్వర్ పల్లిలో రక్తదాన శిబిరం




**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** చట్టం కామారెడ్డి ప్రనిధి కారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని బండ రామేశ్వర్ పల్లె లో రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ఐవిఎఫ్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బాశెట్టి మీనా నాగరాజు సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్,జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు పేర్కొనడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ బాలు,జమీల్ హైమాద్ లు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో వేసవికాలం కావడం వలన రక్త నిల్వలు తగ్గిపోవడం జరిగిందని దూర ప్రాంతాల నుండి వచ్చిన రోగులకు రక్తం దొరకకపోవడంతో నిజామాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లి తీసుకుని వచ్చే పరిస్థితి నెలకొని ఉందని అన్నారు.ప్రభుత్వ రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలు ఉన్నట్లయితే వాటిని ఉచితంగానే చికిత్స నిమిత్తం వచ్చిన రోగులు పొందవచ్చునని అన్నారు,ఈ రక్తదాన శిబిరానికి యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్ లు పాల్గొనడం జరిగింది.

# ఐదుగురిపై వీధి కుక్కల దాడి.. విచక్షణ రహితంగా గాయాలు



**చట్టం రామగుండం కమిషనరేట్:** వీధి కుక్కలను చూసి భయపడే రోజులు వచ్చాయి. బయటకు వెళ్లే సమయంలో వీధిలో కుక్కలు ఉన్నాయంటే చాలు వామ్మో కుక్కలు అంటూ.. అటు వైపునకు వెళ్లడమే మానేసుకుంటున్న పరిస్థితి. చిన్నా, పెద్ద అని తేడా లేకుండా అందిరపై దాడి చేస్తూ వీధికుక్కలు రెచ్చిపోతున్నాయి.కాచాపూర్ లో వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి, 5 గురి పై వీధి కుక్కలు దాడి చేసి విచక్షణా రహితంగా కరిచాయి. రోడ్లపై నడుచుకుంటూ వెళ్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని వీధి కుక్కలు దాడులు చేయడంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. వీధి కుక్కల బెడదా తగ్గించటానికి ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకోవాలని కాచాపూర్ ప్రజలు కోరుకుంటుంన్నారు.

# 2న విగ్రహ ప్రతిష్టాపన

**చట్టం, బోథ్:** బోథ్ మండలంలోని సంగ్వి గ్రామంలో కొత్తగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్టపన పూజ కార్యక్రమం తేదీ. 02/04/2025 రోజున మొదలుకొని మూడు రోజుల పాటుపూజలు కొనసాగుతాయని గ్రామ పటేల్ అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ గ్రామ

# ప్రమాదాలను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- తూప్రాన్ డిఎస్పీ సోమ వెంకట్ రెడ్డి



**చట్టం, తూప్రాన్ :** మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఐటీసీ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన 240,000 రూ. విలువైన సీసీ కెమెరాలను తూప్రాన్ డి.ఎస్.పి సోమ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. దండుపల్లి వద్ద ఉన్న ఐటీసీ కంపెనీ వారు వాహనాల నంబర్ ప్లేట్ ను గుర్తించే ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజ్ సీసీ కెమెరాలను, బారి కేడ్లను అందించారు. డీఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారి 44 పై రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి బాధితులకు న్యాయం చేయడానికి వీలుంటుందన్నారు. సీసీ కెమెరాలు ప్రమాదాలను , ప్రమాదానికి కారణమైన వ్యక్తులను గుర్తించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ గమ్యాన్ని చేరాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ రంగా కృష్ణ, ఎస్సై సుభాష్ గౌడ్, కంపెనీ హెచ్.ఆర్ సూర్య భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



**చట్టం / పరకాల ;** పరకాల పట్టణంలోని శ్రీ గందె సీతారాములు & కంపెనీ యజమాని గందె సత్యానందం ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినమున సేవా దృకృథంతో వేసవికాలంలో మండుటెండలో బాటసారిలకు వివిధ గ్రామాల నుంచి పరకాల్లో పలు రకాల పనులకు విచ్చేస్తున్న రైతు సోదరులకు ప్రజలకు దాహార్తిని తీర్చుటలో తన వంతు సహాయం చేసే సదుద్దేశంతో ఉచిత చలివేంద్రమును ప్రారంభించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ చలివేంద్రమును నిర్వహిస్తూ బాటసారిలకు చల్లని నీటిని అందిస్తున్నామని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరకాల పరిసర గ్రామ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందచాహలతో సంతోషంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు శిరీష దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్




**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసే దిశగా ముందుకు పోతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని మీసేవ సెంటర్లో రాజీవ్ యువ వికాసం పోర్టల్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.స్వయంగా దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసుకునే విధానాన్ని నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీలు యువతి, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పథకానికి సంబంధించి ఇప్పటివరకు హవేలీ ఘనపూర్ మండలంలో 68 దరఖాస్తు స్వీకరించడం జరిగిందని ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చుని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకంలో సుమారు 75 రకాల యూనిట్ల ఏర్పాట్లుకు పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా డిఆర్డీవో ఉంటారని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన యువతి యువకులు అధికారిక వెబ్సైట్ https://tgobmms.gg.gov.in ఆన్లైన్ దరఖాస్తు చేయాలని, ప్రింట్ తీసిన దరఖాస్తును ఎంపిడిఓ, మున్సిపల్ పరిధిలో. మున్సిపల్ కమిషనర్ కు అందచేయాలని తెలిపారు.జిల్లాకు చెంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారై, పరిమిత ఆదాయ వనరుల గల బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ యువత రేషన్, పాన్ కార్డు ఫోన్ నెంబర్, ఫొటో, ఆధార్ కార్డ్, కుల, ఆదాయ, ధ్రువీ కరణ పత్రాలను దరఖాస్తులో నమోదు చేయాలన్నారు. దరఖాస్తులు స్వీకరణకు ఆఖరు తేదీ 5.04.2025 వరకు ఉందని అన్నారు.
కలెక్టర్ మీసేవ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ బీఎస్పీ తాజా మాజీ అధ్యక్షులు పల్లికొండ నర్సయ్య గంగపుత్ర బీఎస్పీ పార్టీ సభ్యత్వనికి రాజీనామా చేసి తన అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలోకి బాల్కొండ నియోజకవర్గం, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి సాధారగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా, నరసయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వము లో మార్పు కోరిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కడితే ప్రజలకు పంగనామాలు పెట్టినారని పల్లికొండ నరసయ్య ఆవేదన వ్యక్తపరిచారు . ఇందులో భాగంగా భీంగల్ మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్ మాట్లాడుతూ, పల్లికొండ నరసయ్య మన పార్టీ ప్రజల్లో ఉండి మీరు కూడా మాతో కలిసి, పార్టీ అభివృద్ధి కోసం పనిచేయడానికి, రావాలని భీంగల్ మాజీ తాజా ఎంపీపీ మహేష్, అన్నారు. కార్యక్రమానంతరం నరసయ్య, అతని బృందం కృతజ్ఞతలు మహేష్ కు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో, డాన్ శీను, ఎర్రోళ్ల బాలయ్య, ఎర్రోళ్ల పెద్ద బాలయ్య, చేగంటి ఎర్రన్న, నవీన్, సురేష్, టీచర్ గంగాధర్, మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, దొంకంటి నరసయ్య, శర్మా నాయక్, మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, తదితరులు చేరికలలో పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న కలప రవాణా



- పర్యవేక్షణ లేని సంబంధిత అధికారులు
- చెట్లను నరకడంతో బోడు బాస్ పోతున్న గ్రామాలు

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల పరిధిలో చెట్ల నరికివేత జోరుగా సాగుతున్న ఏ ఒక్కరు కూడా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజుల నుండి నవాబుపేట్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పచ్చదనముతో నిండి ఉన్న చెట్లను కొంతమంది ఇష్టానుసారంగా చెట్లను నరుకుతూ ఉన్న సంబంధిత అధికారులు మాత్రం పర్యవేక్షించడం లేదని ఆ గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. చెట్లను నరకొద్దాని గ్రామాల ప్రజలు అడిగినప్పుడు మా దగ్గర అన్ని పర్మిషన్లు ఉన్నాయి అందుకే మేము చెట్లను నరుకుతున్నామని సమాధానం ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ఎన్ని చెట్లకు పర్మిషన్ ఇచ్చారు, వారు ఎన్ని చెట్లు నరుకుతున్నారు ఎవరు కూడా పరిశీలించలేని పరిస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. గత నెల రోజుల నుండి మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని చెట్లను నరుకుతూ ఉంటే గ్రామాలు పచ్చదనంతో పోయి బోడు వాసి పోతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఓవైపు చెట్లను నాటమని వాటిని కాపాడమని చెబుతూ ఉంటే మరోవైపు కొంతమంది వ్యక్తులు ఉన్న చెట్లన్నిటిని నరుకుతూ పోతూ ఉంటే చివరికి ఎలాంటి స్థితి ఏర్పడుతదో సంబంధిత అధికారులే ఆలోచించాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలపను తరలిస్తున్న వ్యక్తులపై పర్యవేక్షించి పర్మిషన్ లేని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అటవీ సంపదను కాపాడాలని కోరారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# ఎస్ఎన్ పురం లో వరి కాంటా ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



**చట్టం న్యూస్ మోస్రా / వర్ని :** నిజామాబాద్ జిల్లా వర్ని మండల పరిధిలోని పిపిసి ఎస్ ఎన్ పురం సెంటర్ ఏఎంసి ఛైర్మన్ కులకర్ణి సురేష్ బాబా ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రైతులు వరి పంట దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు ప్రభుత్వం నిర్ణయించిన ఎంఎస్పి ధర ప్రకారం గ్రేడ్ A 2320 గ్రేడ్ B 2300 ప్రభుత్వం నిర్ణయించిన ధర సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నామాల సాయిబాబు, వైస్ చైర్మన్ వంక నాగరాజు, డైరెక్టర్ బానోత్ బాబ్యా, సంఘ మాజీ అధ్యక్షులు నేమాని వీర్రాజు, మైనారిటీ నాయకులు అబ్దుల్ బారి ఏఎంసి సెక్రటరీ సిబ్బంది సొసైటీ సెక్రటరీ డి.పి.గంగాధర్, సిబ్బంది రైతులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**భూపాలపల్లి చట్టం ప్రతినిధి ;**మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని తెలంగాణ సామాజిక రచయితల సంగం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. తమ గురూసమానులు పూర్వ ప్రధానోపాధ్యాయులు మస్తాన్ వలే ఇంటిలో జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొని ఈద్ ముబారక్ తెలియ చేశారు అనంతరం సహ పంక్తి భోజనాలు చేశారు. వారితో పాటు మోగిలి పేట గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు కొమ్మిడి లక్ష్మణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డీ, గోపాల్ రెడ్డి, రాజీ రేడ్డి, చిట్టి రెడ్డి, రాజి రెడ్డీ, జసగదీశ్వర్ దాస్ కుమార్ రాజు సిన్హా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ని పరామర్శించిన మాజీ మంత్రి



**చట్టం రామగుండం :** గత మూడు రోజులుగా అనారోగ్యానికి గురై మంచిర్యాల ఆదిత్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్ ని మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ ఎల్ రమణ మంచిర్యాల మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ పరమర్శించారు. చందర్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు అకాక్షించారు.

# పదవి విరమణ పొందుతున్న వారికి సన్మానం



**చట్టం రామగుండం :** రామగుండం ఏరియా 1 జియం కార్యాలయం పర్సనల్ డిపార్ట్ మెంట్ నందు విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న బంగారు సారంగపాణి, సీనియర్ పిఒ ని రామగుండం ఏరియా 1 జియం కార్యలయం సమావేశ హాలు నందు వారికి ఆర్జీ. 1 జియం డి.లలిత్ కుమార్ పూలమాలలు మరియు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు.ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ వారు క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ డి.వి.రావు, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి క్రాంతి, ఎఐటియుసి ప్రతినిది రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒ హనుమంత రావు, శ్రవణ్, ఇతర అధికారులు కుమార స్వామి, ధన లక్ష్మి బాయి, సాయి ప్రసాద్, వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ఆర్ యు వి పథకానికి రేషన్ కార్డు నిబంధన తొలగించి ఏప్రిల్ 20 వరకు గడువు పొడిగించాలి

- **బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు , వెంకట్రాములు.**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి నిబంధన తొలగించి, దరఖాస్తు చేయడానికి గడువును ఏప్రిల్ 5 నుండి కనీసం 15 రోజులు పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ నిరుద్యోగులైన యువతకు రూ. ఒక లక్ష నుండి నాలుగు లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు అందజేసి ఉపాధి కల్పించే మంచి సంకల్పంతో ప్రవేశ పెట్టిన రాజీవ్ యువవికాసం పథకం స్వాగతించదగినదన్నారు. కానీ ఇందులో పెట్టిన నిబంధనలు నిరుద్యోగ యువతకు గుదిబండగా మారాయన్నారు. గత పదేళ్లుగా లక్షలాధి మంది అర్హత కలిగిన పేదవారు రేషన్ కార్డుల కోసం అనేకసార్లు దరఖాస్తులు చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగిన గత ప్రభుత్వం కానీ ఈనాటి ప్రభుత్వం గానీ ఇంతవరకు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని, అలాంటప్పుడు రేషన్ కార్డులు లేని వారు దరఖాస్తులు ఎలా పెడతారని ఆయన ప్రశ్నించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన తొలగించాలన్నారు. దరఖాస్తుదారులకుఅవసరమైననివాసం ,ఆదాయం ,కులము సర్టిఫికెట్ల కోసం మీ సేవా కేంద్రాలలో అప్లై చేసితిరిగి తిరిగి ఇబ్బందులపాలవుతున్నారని వారికి యుద్ధప్రాతి పదికన అందించే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వెంకట్రాములు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేందుకు రాజీవ్ యువ వికాసం పథకం నిబంధనలలోమార్పులుచేర్పులు చేసిగడువును ఏప్రిల్ 15 వరకు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# దిగుబడి రాక రైతు ఆత్మహత్య



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** వేసిన పంటకు దిగుబడి రాక మరోవైపు పంట ఎండిపోవడంతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజంపేట మండలం పొందుర్తి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం పొందుర్తి గ్రామానికి చెందిన తిరుగుడు స్వామి (36) పొందుర్తి గ్రామ శివారులో తనకున్న రెండు ఎకరాల పంట పొలంలో దిగుబడి రాక నీరు లేక పంట ఎండిపోయింది. దీంతో మనస్థాపానికి గుర్రై సోమవారం ఉదయం ఇంటి ముందు గల హాలులో లుంగీతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య పోచవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కొత్తగాడి రెసిడెన్షియల్ హాస్టల్లో విద్యార్థులపై కక్ష సాధిస్తున్న ప్రిన్సిపాల్

- **క్లాస్ టీచర్ పర్మిషన్ ఉన్నా గానీ విద్యార్థినీలను మనస్థాపానికి గురి చేస్తున్న ప్రిన్సిపాల్**
- **సమస్యలపై బయట చెప్పొద్దని విద్యార్థినిలపై ఒత్తిడి తెస్తున్న ప్రిన్సిపాల్**
- **సంఘటనలపై సంఘటనలు జరుగుతున్న కొత్తగటి రెసిడెన్షియల్ హాస్టల్**




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వికారాబాద్ మునిసిపల్ కొత్తగాడికి చెందిన రెసిడెన్షియల్ హాస్టల్లో వరుసగా సంఘటనలపై సంఘటనలు జరుగుతూ వస్తూ ఉన్నాయని విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులు ఆరోపిస్తూ ఉన్నారు. విద్యార్థినీల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం... గత కొన్ని రోజుల క్రితం వైస్ ప్రిన్సిపాల్ ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా కాలు విరిగి ప్రాణాపాయస్థితి దక్కిందన్నారు. ఆ సంఘటన పూర్తిగా మరుగు కాకముందే మరో సంఘటన కొత్తగాడి రెసిడెన్షియల్ హాస్టల్లో చోటు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నకాల సమయంలో కొత్తగాడి రెసిడెన్షియల్ హాస్టల్ విద్యార్థినిలు క్లాస్ టీచర్ పర్మిషన్ తీసుకొని వికారాబాద్ పట్టణంలో షాపింగ్ చేసుకొని తిరిగి హాస్టల్ కు రావడం జరిగిందని విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులు విద్యార్థినిలు ఆరోపించారు. క్లాస్ టీచర్ పర్మిషన్ ఉన్న కానీ ప్రిన్సిపాల్ మాత్రం నా పర్మిషన్ లేనిది ఎలా బయటికి వెళ్తారని విద్యార్థినిలను కొడుతూ తిట్టడం జరిగిందని విద్యార్థినిల తల్లిదండ్రులు పేర్కొన్నారు. విద్యార్థినిలను కొట్టడమైన తిట్టడం అయిన వారి బాగోగుల కోసం ఉండాలి కానీ కక్ష సాధింపు కోసం ఉండకూడదని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ హాస్టల్ మొత్తం పెత్తనం శిలాయించాలని ఆ కక్ష మొత్తం విద్యార్థినిలపై తీసుకోవడం జరుగుతుందని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపించారు. ప్రిన్సిపల్ హాస్టల్లో అనేక రకాలుగా విద్యార్థులు హింసిస్తున్న కానీ ఈ విషయాలను ఎవరైనా బయట చెబితే మీ జీవితాలే నాశనం అవుతాయంటూ వారికి లేనిపోని భయాందోళన కలిగించి విద్యార్థినీలను మానసిక ఒత్తిడికి గురి చేయడం జరుగుతుందని ఆరోపించారు. విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులు కక్షల పేరుతో విద్యార్థినీలను వేధిస్తే ఆమెకి ఎలాంటి సంతోషం కలుగుతుందో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్లో సంఘటనలపై సంఘటనలు జరుగుతున్నా కానీ సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన ఈ ప్రిన్సిపాల్ ఈ విధంగా తన ఇష్టానుసారమైన విదంగా ప్రవర్తిస్తుందని పేర్కొన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్ లలో విద్యార్థులు మానసిక ఒత్తిడి నుంచి దూరం అవ్వాలంటే ఇలాంటి ఉపాధ్యాయులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన న్యాయం చేయాలని ఆరోపించారు.

# అల్లా దయతో పరకాల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

- **కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ**



**చట్టం /పరకాల ;** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈరోజు పరకాల పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం మత పెద్దలను,మత గురువులను పరకాల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి,ముస్లిం సోదర సోదరీ మణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, పేర్కొన్నారు. ఈద్ఉల్ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం పురస్కరించుకొని ఈరోజు పరకాల పట్టణంలోని ఈద్గా మైదానంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగలో ఒకటి రంజాన్ అని కొనియాడుతూ చెడు భావాలని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ పండుగని అన్నారు. ఈ పవిత్ర మాసం దీక్షలు, ప్రేమ, దయ, సౌభ్రతృత్వ గుణాలు పంచుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పుడు మన కాంగ్రెస్ ప్రభుత్వంలో మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ముస్లింలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. అల్లా దయతో మన రాష్ట్ర, పరకాల నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ పండుగ మానవాళికిచ్చే గొప్ప సందేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచగిరి జయమ్మ,ఎండి రంజాన్ అలీ, ఒంటేరు రామ్మూర్తి,చందుపట్ల రాఘవరెడ్డి,మడికొండ సంపత్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, మడికొండ శ్రీను, బొమ్మ కంటి చంద్రమౌళి, ఒంటేరు శ్రావణ్, మడికొండ సంపత్, అల్లం రఘునారాయణ, పబ్బ శ్రీనివాస్, బొచ్చు అనంత్,ఎండి సాబిర్, కోడపాక ఐలయ్య, ఎండి హాజీ, బొచ్చు దశకోటి, బొచ్చు సంపత్, ఒంటేరు వరుణ్, పోచనపల్లి నాగరాజు, బొచ్చు అనిల్, బొచ్చు రాజు, ఒంటేరు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా వ్యాల్ల హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **ఆశ్రమాల్లో అన్నదానాలు**
- **విద్యార్థికి కాలేజీ ఫీజు రూ.30 వేలు**
- **క్యాన్సర్ పేషెంట్ కు రూ.7 వేలు**



**చట్టం రామగుండం:** వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం రామగుండం నియోజకవర్గం పరిధిలో ఘనంగా నిర్వహించారు. రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫౌండేషన్ సభ్యులు రక్తదానం చేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రామగుండంలోని తబిత ఆశ్రమంలో, స్థానిక 5 ఇంక్లైన్ లోని అమ్మపరివార్ ఆశ్రమంలో అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కీర్తిశేషులు అబ్బోజు రాంబాబు కుమారునికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కాలేజీ ఫీజు రూ.30 వేలను, ఫౌండేషన్ ఆధ్వర్యంలో అబ్బోజు శ్రీరామ్ కి వ్యాల హరీష్ రెడ్డి తల్లిదండ్రులు వాళ్ళ అనసూయ, రాంరెడ్డి చేతుల మీదుగా అందించారు. అలాగే స్థానిక తిలక్ నగర్ కు చెందిన క్యాన్సర్ పేషెంట్ కి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.70 వేలను అందించారు. అంతే కాకుండా స్థానిక రెండవ డివిజన్ పరిధిలో నివాసముండే, మానసిక పరిస్థితి సరిగా లేని యువకుని కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా అబ్బోజు శ్రీరామ్ మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాల కాలంగా ప్రతి సంవత్సరం కాలేజీ ఫీజు రూ.30 వేలతో వ్యాల్ల హరీష్ రెడ్డి విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా తన చదువును కొనసాగిస్తున్నానని, ఈ సంవత్సరం కూడా ఆయన జన్మదినం సందర్భంగా ఆ మొత్తాన్ని అందించారని, అదేవిధంగా హరీష్ రెడ్డికి, అలాగే వారి తల్లిదండ్రులకు, రామగుండం వీహెచ్ఆర్ టీంకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, భవిష్యత్తులో తప్పకుండా మంచి ఉద్యోగం సాధించి హరీష్ రెడ్డికి, వీహెచ్ఆర్ ఫౌండేషన్ కు మంచి పేరు తీసుకొస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, పలు డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

# రంజాన్ పవిత్రత, త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**చట్టం రామగుండం :** గోదావరిఖనిలో శారదా నగర్, రామగుండం, ఎన్ టి పి సి, ఫోరిక్లయిన్ ఈద్గాల వద్ద వేరు వేరుగా నిర్వహించిన రంజాన్ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.వారు మాట్లాడుతూ, రంజాన్ పవిత్రత, త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని తెలిపారు. మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. రామగుండం నియోజకవర్గం లో ఉన్న ఈద్గాలు కామ్రస్థాన్ నుల అభివృద్ధికి 4 కోట్ల రూపాయలు, షాదీ ఖానా కు 2కోట్ల రూపాయలు విడుదల చేయించడం జరిగిందని అన్నారు. రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు..




**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇమ్రోస్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సలాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యువత అన్ని రంగాల్లో ముందుండి సమాజ సేవ కు తోడ్పడాలని మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు . అదేవిధంగా రాజీవ్ యువ వికాస్ పథకం గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాస్ తండ్రి తాహిర్, హాఫీస్ సద్దాం, వకీల్ ముల్సాబ్, న్యాయవాది ఫెరోస్ తదితరులు పాల్గొన్నారు

# వడ్డీ వ్యాపారిపై టాస్క్ ఫోర్స్ దాడులు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీలో టాస్క్ ఫోర్స్ అధికారులు సోమవారం రోజు రాత్రి సోదాలు నిర్వహించారు. అధిక వడ్డీ వసూలు చేస్తున్నారన్న కారణంతో పూర్తి సమాచారం మేరకు టీచర్స్ కాలనీకి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ అధికారి అంజయ్య. కుదువ పెట్టుకుని డబ్బులను ఇచ్చిన ద్విచక్ర వాహనాలను ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి.సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం మదన్ పల్లి గ్రామంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ సోదర భావం శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. అనంతరం వారు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు ముస్లిం బచావో తెహరిక్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్.కె మజీద్, సోమవారం రోజు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ ముఖ్యమైన పండుగ అని, రంజాన్ పండుగ శాంతికి చిహ్నం అని, మత సామరస్యానికి ప్రతిక అని అన్నారు. మైనారిటీ సోదరులు గ్రామ గ్రామాలలో ఉన్న ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారని తెలిపారు. మైనార్టీలు అన్ని రంగాల్లో ముందుండలని వారు ఆకాంక్షించారు.

# మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా మైనార్టీ సోదరులకు హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు ఎస్.కె వసీం, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రోజు ఆయన ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు ఎవరికైనా అన్యాయం జరిగితే తమను సంప్రదిస్తే తగు న్యాయం చేస్తామని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు.


# టాక్స్ వసూళ్లతో జిల్లాలోనే మొదటి స్థానం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం 78 శాతం టాక్స్ వసూళ్లతో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచామని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. సోమవారం రోజు మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 6.46కోట్లు డిమాండ్ ఉండగా ఐదు కోట్ల 40 లక్షలు వసూలు చేశామని వెల్లడించారు. ఇందుకు కృషిచేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. టాక్స్ వసూళ్లకు సహకరించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రక్త ప్రసరణ మార్గానికి ఆద్యులు విలియం హార్వే

మానవ శరీరం లో రక్తం ప్రధాన పాత్ర పోషిస్తుంది ఆరోగ్య వంతుడి లో సుమారు అయిదు నుండి ఆరు లీటర్ల రక్తం ఉంటుంది నేడు అనేక మంది రక్త లేమితో భాద పడుతూ వున్నారు రక్తం రక్త నాళాలలో ప్రశరణ చేస్తుంది అలాంటి రక్తము మీద ఎన్నో పరిశోధనలు చేశాడు విలయం హార్వే విలియం హార్వే ఏప్రిల్ 1, 1578 న జన్మించారు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్త ప్రసరణ జరిగే పద్ధతిని చాలా క్రితమే వివరిం ని నేటి వైద్యులకు మార్గదర్శకుడయ్యాడు. మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విలియం హార్వేకు దక్కుతుంది. విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్‌స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న సంపన్నుడైన పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టాడు. పదిహేనవ యేట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరాడు. పట్టభద్రుడయ్యాడు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరాడు. అక్కడ హరోనిమస్ ఫాబ్రీసియస్ అనే ప్రముఖ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం పుచ్చుకున్నాడు. 1602 లో వైద్య శాస్త్రం లో పట్టా పుచ్చుకొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొందగలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితుడయ్యాడు. అంతటి హోదాలో ఉన్న సంపన్నుడెవరైనా విలాసంగా జీవితం గడిపేస్తారేమో కానీ, విలియం హార్వే మాత్రం కొత్త విషయాలు తెలుసుకోడానికి పరిశోధకుడిగా మారాడు. గుండెకు సంబంధించిన సందేహాలు మాత్రం ఆయనను వదలలేదు. గుండె నుండి బయలుదేరిన రక్తం రక్త నాళాలలో అటూ ఇటూ ప్రవహించి చివరికి హరించుకు పోతుందే తప్ప మళ్లీ గుండెను చేరదు అనే వాదంలో నిజం ఉన్నట్లు హార్వేకు తోచలేదు. పెద్ద పెద్ద సిరలలో కవాటాలు ఎందుకు ఉంటాయనే తపన కూడా ఈయనలో బయలుదేరింది.1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ లో ఈయన లెక్చరర్ గా నియమింపబడ్డారు. చేపలు, కప్పలు, కోళ్ళ పిండాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాటి రక్త ప్రసరణ గురించి ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేయసాగాడు. గుండె ముడుచుకోవటం వల్ల రక్తం ధమనుల ద్వారా రక్త నాళాలకు వెళుతుందని తెలుసుకున్నాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టుకోవడమే అని రుజువు చేశాడు. గుండెలో నాలుగు గదులు ఉంటాయని, ధమనుల ద్వారా గుండె లోని రక్తం బయటికి పంప్ చేయబడుతుందని, సిరల ద్వారా కవాటాలు రక్తాన్ని గుండె వైపుకి వెళ్ళనిస్తాయే కాని గుండె లోంచి రక్తాన్ని వెలుపలికి రానివ్వవని తెలుసుకున్నాడు. ఒక అర గంటలో



శరీరంలో ఉన్న మొత్తం రక్తం గుండె నుండి వెలువడే రక్తమే ఎక్కువగా ఉంటుందని నాడీ వేగం, గుండె స్పందించే రేటు ఆధారంగా నిర్ధారించుకోగలిగాడు. మానవ శరీరంపై ఆసక్తి పెంచుకున్న హార్వే అనేక జంతువుల శరీర అంతర్భాగాలను క్షుణ్ణంగా పరిశీలించి గుండె పనితీరు, రక్త ప్రసరణ విధానాలను గమనించాడు. చనిపోయిన ఖైదీల శరీరాలను అడుగడుగునా పరిశీలించడం ద్వారా గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని, శరీరంలో సిరలు, ధమనుల ద్వారా రక్తం వలయాకారంలో ప్రవహిస్తుందని తెలుసుకు



న్నాడు. రక్తం ప్రవహించే మార్గంలో వాల్వులు ఎలా పనిచేస్తాయో కనిపెట్టాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్పగలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు. వీరు జూన్ 3 1657 లో మరణించారు మంచి పౌష్టికాహరము తీసుకుంటే రక్తము వృద్ధి అవుతూ వుంది విలియం హార్వే జయంతి ని ప్రతీ పాఠశాల లో జరుపుకుందాం వారి గూర్చి విద్యార్థులకు తెలుపుదాం

**కామిడి సతీష్ రెడ్డి ములుగు పల్లి ఉన్నత పాఠశాల**
**భూపాల్ పల్లి జిల్లా**
**ఏప్రిల్ 1 న విలియం హార్వే జయంతి సందర్భంగా**
**9848445134**

## ఎడ్యుకేషన్ పాలసీ మతతత్వాన్ని పెంచుతోంది

- **మోడీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలహీనపరుస్తోంది**
- **కేంద్రీకరణ, వాణిజ్యీకరణ, మతతత్వాన్ని అనుసరిస్తోంది**
- **కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ విమర్శలు**



**న్యూఢిల్లీ:** 'కేంద్రీకరణ, వాణిజ్యీకరణ, మతతత్వీకరణ'ను ముందుకు తీసుకెళ్లడానికే కేంద్రం నూతన విద్యా విధానాన్ని (ఎన్ఈపీ) ఉపయోగిస్తోందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ సోనియా గాంధీ అన్నారు. ది హిందూ దినపత్రిక కోసం 'ది త్రీ సీస్ దట్ హాంట్ ఇండియన్ ఎడ్యుకేషన్ టుడే' పేరుతో రాసిన ఆర్టికల్‌లో కేంద్ర ప్రభుత్వ విధానాన్ని బలమైన పదజాలంతో తప్పుబట్టారు. ఎన్ఈపీ పేరుతో బీజేపీ ప్రభుత్వం భారీ కుట్రకు తెరలేపిందని, పూర్తి స్థాయిలో సంప్రదింపులు జరపకుండా రాజకీయ స్వలాభం కోసం విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారని సోనియా గాంధీ విమర్శించారు. ఎన్ఈపీ అమలులో కీలక నిర్ణయాల నుంచి రాష్ట్ర ప్రభుత్వాలను మినహాయించింది. విద్యా విధానాల్లో గణనీయమైన మార్పులు ఉన్నప్పటికీ.. కేంద్ర, రాష్ట్ర విద్యా మంత్రులతో కూడిన సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ 2019 సెప్టెంబర్ నుంచి సమావేశం కాలేదన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. విద్యా హక్కు చట్టానికి మద్దతు ఇచ్చే సమగ్ర శిక్షా అభియాన్ గ్రాంట్లను నిలిపివేయడం ద్వారా కేంద్రం ఆర్థిక ఒత్తిడిని ఉపయోగించి పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ పథకాన్ని అమలు చేయాలని బలవంతం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం విద్యా హక్కును సమర్థించడం కంటే ప్రచారంపైనే ఆసక్తి చూపుతుందని ఆరోపించారు. ఎస్ఎస్ఏ నిధులను రాష్ట్రాలకు బేషరతుగా విడుదల చేయాలని పార్లమెంట్ స్టాండింగ్కమిటీ 363వ నివేదికను ఆమె ప్రస్తావించారు. కొత్త విద్యా విధానం వెనుక బీజేపీ ఎజెండా ఉందని ఆరోపించారు. విద్యా కాషాయీకరణ, కేంద్రీకరణ, వాణిజ్యీకరనే ముఖ్య ఉద్దేశమని దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వం ఈ నూతన పాలసీ ద్వారా చెప్తున్న లక్ష్యాలు వాస్తవానికి చాలా దూరంగా ఉన్నాయని అన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**చట్టం, కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట ఈద్గా వద్ద జరిగిన రంజాన్ వేడుకలలో పాల్గొని ముస్లిం మతపెద్దలకు,గురువులకు,సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప గుట్ట రారాజు ఫంక్షన్ హాల్ లో ఎమ్ పీ పీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్న మాధవుని శ్రీదేవి భాస్కర్ రాజు ల పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తోపాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ హోదాల పదాదికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ గ్రామాల్లో ప్రచారం చేయాలి



**చట్టం, శంకరపట్నం:** శంకరపట్నం మండల కేంద్రంలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగని బసవయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులు మండల కోఆర్డినేటర్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడారు బిఆర్ అంబేద్కర్ను బిజెపి పార్టీ అవమానపరిచిందని పార్లమెంట్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ ను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గ్రామస్థాయి బ్లాక్ స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలను అన్ని స్థానాల నాయకులను నాయకత్వం వహించాలన్నారు. పార్టీలో గల కుల మతం భేదం లేకుండా వర్గాలు లేకుండా పార్టీని ముందుకు నడిపించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు. మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో బహిరంగ సభలు ర్యాలీలు ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి ప్రజలకు కాంగ్రెస్ పథకాలను తెలియజేయాలని తెలిపారు. గ్రామాలు పర్యటించి కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలపాలన్నారు.

## నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం





- **ఈనెల 4వ తేదీన మెగా జాబ్ మేళా.**
- **జాబ్ మేళా ను వినియోగించుకోవాలి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**

**చట్టం /పరకాల ;** పరకాల నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈనెల 4వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.పరకాల పట్టణ కేంద్ర సమీపంలోని లలిత కన్వెన్షన్ హాల్లో ఈ నెల 4వ తేదీన జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సంబంధిత అధికారులతో కలిసి లలిత కన్వెన్షన్ హాల్లో జాబ్ మేళా నిర్వహించే పరిసర ప్రాంతాలను పరిశీలించి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేసి, జాబ్ మేళా కు హాజరయ్యే నిరుద్యోగ యువతకు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు రెజ్యూమ్, విద్యార్హతా జిరాక్సులు, ఆధార్ కార్డు, పాన్ కార్డ్, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు రిప్రెజెంటేషన్


- **రేషన్ డీలర్లను ప్రభుత్వమే ఆదుకోవాలి**
- **రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు,పద్మావతి,**



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అధ్యక్షతన సన్నబియ్యాన్ని ప్రారంభించిన ఐటీ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబ ఆరు గ్యారంటీలో భాగంగా ఎలక్షన్స్ల ముందు మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన విధంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తానని హామీని ఈరోజు భూపాలపల్లి జిల్లాలో ప్రారంభించిన దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎలక్షన్స్ ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రేషన్ షాప్ డీలర్ కు గౌరవ వేతనం 5000 అదేవిధంగా క్వింటాకు 300 రూపాయల కమిషన్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు అది అమలు చేయలేదు కావున మా రేషన్ డీలర్ల బాధలను అన్నిటిని అర్థం చేసుకుంటారని మీరు మేనిఫెస్టో పెట్టిన విధంగా మాకు గౌరవ వేతనంఅనం ఇస్తారని జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పద్మావతి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు ,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రిప్రజెంటేషన్ అందజేశారుఈ కార్యక్రమంలో జిల్లాలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలను అవమానిస్తున్నారు

- **జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు**



**చట్టం, శంకరపట్నం :** ఉపాధి హామీ కూలీలకు వేతనం ఏడు రూపాయలు మాత్రమే పెంచడం అనేది గ్రామీణ పేదలను అవమానించడమేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు అన్నారు. సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలో మాట్లాడుతూ ,ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం 11% ఉంటే, ఉపాధి వేతనం కేవలం 2% పెంచడం సిగ్గుచేటన్నారు. పార్లమెంటు సభ్యుల వేతనం పెంచినట్లు, ఉపాధి కార్మికుల వేతనాన్ని కూడా పెంచాలి. సుప్రీంకోర్టు సూచనలను కూడా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో వామపక్ష ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు రోజుకు 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది.2022 నుంచి 2025 మధ్య గోవాలో గరిష్టంగా 10.56% వేతనం పెరిగి 400 రూపాయలు కాగా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 3.02% మాత్రమే పెరిగింది. తెలంగాణలో 300 నుంచి 307 రూపాయలకు మాత్రమే పెరిగింది.ఈ వేతన వ్యత్యాసాలు ఆర్థిక అసమానతలకు దారితీస్తాయి.పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని 800 రూపాయలకు పెంచాలి. పని దినాలు 200 రోజులకు పెంచాలి.పట్టణ ప్రాంతాల్లో, మున్సిపల్ కార్పొరేషన్లలో, విలువైన గ్రామాల్లో ఉపాధి హామీ పనిని విస్తరింపజేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**చట్టం /పరకాల ;** పరకాల నియోజకవర్గంలోని జిడబ్ల్యుఎంసి 17వ డివిజన్ ఆదర్శనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు రంజాన్ పర్వదినం సందర్భంగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి పూలబోకే అందచేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే గారు మైనార్టీ సోదరులకు స్వీట్లు తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు

**ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...**

పవిత్ర పర్వదినం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు జరుపుకునే అతి పెద్ద పండుగల్లో రంజాన్ ఒకటి.ఆధ్యాత్మిక పునరుద్ధరణ, హృదయ శుద్ధితో పాటు ఆ అల్లా కృపను పొందే పవిత్రమైన పండుగగా బావిస్తారు. ఆ అల్లా కరుణాకటాక్షాలు అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లడి గ్రామ అభివృద్ధికి నిధుల మంజూరు



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలం కల్లడి గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులకు 25 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. సోమవారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో గల పివీఆర్ భవన్ లో ప్రొసీడింగ్ కాపీలను ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వినయ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, కల్లడి గ్రామ శాఖ అధ్యక్షుడు, శ్రీనివాస్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొండ్రా శివకృష్ణ, వీడీసీ అధ్యక్షుడు బార్ల ముత్యం, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువ ఆపదమిత్ర పథకం విపత్తు ప్రతిస్పందనను బలోపేతం చేస్తుంది

- **అదనపు కలెక్టర్ నగేష్**




**చట్టం, మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో కార్యాలయంలో200) మంది వాలంటీర్లకు తేది: 20032025 నుండి 31032025 వరకు 12 రోజుల పాటు శిక్షణ ముగింపు సమావేశానికి సోమవారం అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఆధ్వర్యంలోజిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం కేంద్ర ప్రభుత్వ పథకం అయినటువంటి ఆపద మిత్ర పథకంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ఈ శిక్షణలో భాగంగా ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు అనగా వరదలు, భూకంపాలు, సునామీలు మరియు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదురుకోవాలి మరియు వాటి నుండి ప్రజల ప్రాణాలను మరియు వారి యొక్క ఆస్తులను ఎలా కాపాడాలి అనే వాటి పైన పూర్తిగా అవగాహన పొందారన్నారు.ఈ శిక్షణ కోసం 200 మంది వాలంటీర్లను రెండు బ్యాచ్ లుగా ఏర్పాటు చేసి TNGO's భవన్ మరియు ప్రభుత్వ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో గల సెమినార్ హాల్లో శిక్షణను ఇవ్వడం జరిగింది. శిక్షణ సమయంలో వాలంటీర్లకు ఉచితంగా బోజన సదుపాయం, వసతి సదుపాయం ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు. ఈ శిక్షణలో అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ, మత్స్య శాఖ, ఇరిగేషన్, మెప్మా శాఖలకు చెందిన ఉద్యోగులు, NCC, NSS విద్యార్థులు, మహిళా సంఘాల వారు మరియు యువతీ యువకులు ఈ శిక్షణలో వాలంటీర్లుగా శిక్షణ పొందాలని వివరించారు. శిక్షణ పూర్తి చేసిన ఆపద మిత్ర వాలంటీర్లకు అదనపు కలెక్టర్ నగేష్ సర్టిఫికేట్ అందించినారు. ఈ కార్యక్రమమలో ఆపద మిత్ర రాష్ట్ర నోడల్ అధికారి గౌతం, జిల్లా యువజన మరిఒయు క్రీడల అధికారి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**చట్టం, మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు, నెలరోజులపాటు ఉపవాస దీక్షలో రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒక్కరిని ఒకరు అల్లాయి బలాయి చేసుకొని రంజాన్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుకున్నారు మోస్రా, గోవూర్ గ్రామాల్లోనూ ముస్లింల ఈద్గాల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామ అనవాయతీగ వస్తున్న ముందుగా గ్రామపంచాయతీ, మరియు సహకార సంఘం ముస్లిం సోదరులు అందరు బయలుదేరి అక్కడ ఉన్న గ్రామ పెద్దలకి నాయకులకి అధికారులకి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ తెలుపుతూ ఒక్కరిని ఒక్కరు కౌగిలించుకొని శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు ఈ కార్యక్రమంలో , చింతకుంట గ్రామ మాజీ సర్పంచ్ కె విమల లింగయ్య ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాసాయ గౌడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు గంగారెడ్డి ని సహకార సంఘం చాంబర్లోకి వెళ్లి శుభాకాంక్షలు తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలి



**చట్టం, శంకరపట్నం :** దేశవ్యాప్త కుల గణన చేపట్టాలని, తెలంగాణ బీసీ బిల్ ను పార్లమెంట్లో ఆమోదించి, 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా ఏప్రిల్ మొదటి వారంలో శంకరపట్నం మండల కేంద్రంలో బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరావధిక రిలే నిరాహార దీక్షలను ఏర్పాటుచేసుకున్నట్లు, బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్ తెలిపారు. అనంతరం శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సమ్మెకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ దేశానికి వెన్నుముకగా ఉండి ఉత్పత్తి, శ్రామికవర్గాలుగా ఈ దేశాన్ని నడిపిస్తున్న బీసీ వర్గాలు నేటికీ వెనుకబడిన వర్గాలుగానే మిగిలి ఉన్నారని విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో నష్టపోతు న్నారని జనాభాలో52% శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని హక్కులు హరించబడు తున్నాయని అన్నారు. స్వాతంత్ర భారతదేశంలో బీసీలు బానిసలుగా మార్చబడ్డారని, విముక్తి చేయడానికి దేశవ్యాప్త స్వతంత్ర పోరాటాన్ని చేయాల్సిన పరిస్థితులు ఎదురైనాయని, బీసీల విముక్తికోసం బీసీ ఆజాది పోరాటం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడిక్యాల భాస్కర్,ప్రధాన కార్యదర్శి వ్యసబట్టు మధుసూదన్ రాజు, బీసీ నాయకులు గుర్రం సదానందం,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, యూత్ రాష్ట్ర అధ్యక్షుడు పంజల రేవంత్, రాష్ట్ర నాయకులు జినుకల లక్ష్మణరావు, గాజవెల్లి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## తేనేటి విందులో పాల్గొన్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు



**చట్టం, కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు యండి ఫిరోజ్ స్వగృహం లో తేనేటి విందులో పాల్గొని అనంతరం కోరుట్ల పట్టణానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు షేక్ అమీర్ స్వగృహంలో తేనిటీ విందులో పాల్గొని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు, మేట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ కూన గోవర్ధన్ వారితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, కోరుట్ల మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఫైసల్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సెక్రటరీ అమ్ముల పవన్, యండి ఫైసల్, వేంకటగిరి, యండి జాఫర్, కల్లెడ గంగాధర్, బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు. అనంతరం మెట్ పల్లి పట్టణానికి చెందిన మాజీ పట్టణ అధ్యక్షులు కుతుబుద్దీన్, ప్రజా కలం స్టాఫ్ రిపోర్టర్ హాజీమ్ స్వగృహం లో రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటి విందుకు హాజరైన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు, మేట్ పల్లి మార్కెట్ కమిటీ చెర్మన్ కూన గోవర్ధన్, వారితోపాటు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాజేష్, మల్లాపూర్ మండల ఫిషర్మన్ అధ్యక్షులు రొడ్డ రాజు, వేంకటగిరి, బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు. అనంతరం మల్లాపూర్ మండలం రాఘవపేటలో జరగబోయే శ్రీ శ్రీ శ్రీ మేడలమ్మ, కేతమ్మ సహిత మల్లికార్జున ఆలయ, నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ను ఆహ్వానించిన రఘువపేట శ్రీకృష్ణ యాదవ సంఘ కార్యవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు వారితోపాటు మేట్ పల్లి మార్కెట్ కమిటీ చెర్మన్ కూన గోవర్ధన్, మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నరెడ్డి తదితరులను ఆహ్వానిచడం జరిగింది.

## నీరు కావాలంటే..నోట్లో మూత్రం పోశారు

- మద్యం మత్తులో రాత్రంతా లైంగిక దాడి
- నాగర్ కర్నూల్ జిల్లా గ్యాంగ్ రేప్ ఘటనలో వెలుగులోకి విస్తుపోయే విషయాలు
- మహిళపై 8మంది సామూహిక అత్యాచారం
- ఆరుగురు నిందితులు అరెస్ట్.. పరారీలో మరో ఇద్దరు



**చట్టం నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండలో శనివారం రాత్రి జరిగిన గ్యాంగ్ రేప్ ఘటనలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. స్నేహితుడితో ఉన్న మహిళను గమనించిన కామాంధులు యువకుడిపై దాడి చేసి బంధించి ఆమెపై రాత్రంతా లైంగికదాడికి పాల్పడ్డారు. అంతేకాదు కామాంధుల చేతిలో నలిగి, అలిసిపోయిన ఆమె దాహం వేస్తుందంటే నోట్లో మూత్రం పోసి మరీ అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఈ కేసు పోలీసులకు సవాలుగా మారింది. ఓ మహిళ ఊరుకొండపేటలో జరుగుతున్న వేడుకలకు తన ఫ్రెండ్‌తో కలిసి వెళ్లి తిరిగి వస్తూ సమీపంలో ఉన్న చెట్టు వద్ద ఆగారు. ఆలయంలో పనిచేసే యువకుడు అటుగా వెళ్తూ ఆ ఇద్దరిని గమనించాడు. వెంటనే అతడు తన మిత్రులకు ఫోన్ చేసి ఇక్కడ జంట ఉన్నారంటూ సమాచారం ఇచ్చాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న 8 మంది యువకులు సంఘటన స్థలానికి చేరుకొని ఆ మహిళతోపాటు ఆమె సహచరునితో వాదనకు దిగారు. ఆపై యువకుడిపై దాడి చేసి అతని షర్ట్ విప్పి చెట్టుకు కట్టేశారు. ఆ తర్వాత మహిళపై 8 మంది కలిసి సామూహిక లైంగిక దాడికి పాల్పడినట్టు సమాచారం.

**సీసీ ఫుటేజీకి చిక్కిన యువకుడు..**

బాధితురాలి ఫిర్యాదుతో ఊరుకొండ పోలీసులు అలెర్ట్ అయ్యారు. వెంటనే సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. వాటిల్లో దేవాలయంలో పనిచేసే యువకుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా రాతంత్రా జరిగిన దారుణం బయటపడింది. అతడు ఇచ్చిన సమాచారంతో మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు సమాచారం. వీరితోపాటు చివరికి మద్యం తెచ్చిన 9వ వ్యక్తి కూడా లైంగికదాడికి పాల్పడ్డట్టు ప్రచారం జరుగుతోంది. వాళ్లంతా అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆ మహిళ తన సహచరుడిని విడిపించుకుని ఉదయం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది.


## యువతి ఆత్మహత్య



**చట్టం, జగిత్యాల:** జీవితం పై విరక్తి చెందిన యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన కథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున జరిగింది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఆకుల శృతి (27) పీజీ వరకు చదువుకొని గ్రూప్స్ పరీక్షల నిమిత్తం ప్రిపేర్ అవుతూ గత కొన్ని నెలల క్రితం ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ పరీక్షలకు హాజరయ్యింది. అయితే ఆ పరీక్షలో ఆమె విజయం సాధించలేకపోయింది. దాంతో తన చదువు కోసం కుటుంబ సభ్యులు పెట్టిన డబ్బులు వృధా అయ్యాయని మదన పడింది. అలాగే తన తండ్రి ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో ఆమె మరింత కృంగిపోయింది. అలాగే తన ఆరోగ్య రీత్యా కూడా ఖర్చులు అధికంగా కావడం, మెరుగైన చికిత్స కోసం ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల జీవితం పై విరక్తి చెందిన మృతురాలు ఎవరు లేని సమయంలో తన ఇంటిలోని దూలానికి చున్నీతో ఉరి వేసుకుంది. తల్లి ఆకుల రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. నవీన్ కుమార్ తెలిపారు.

## దుబ్బాక అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**చట్టం, దుబ్బాక:** నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడానికి ముందుకు రావాలని దుబ్బాక నియోజకవర్గం వెనుకబాటుకు గురైందని, రాజకీయాలకు అతీతంగా దుబ్బాక సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని హబ్షీపూర్ శివారులో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, సమీకృత హాస్టల్ నిర్మాణంకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... దుబ్బాక సమగ్ర అభివృద్ధి కోసం ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసినట్లు తెలిపారు. తాను కోరిన వెంటనే దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, సమీకృత హాస్టల్ నిర్మాణం కు సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయడం జరిగిందని, సీఎంవో కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం కు భూసేకరణ కోసం ఆదేశాలు రావడం జరిగిందన్నారు. దుబ్బాకలో స్కిల్ యూనివర్సిటీ కోసం 25 ఎకరాలు, సమీకృత హాస్టల్ నిర్మాణం కోసం 20 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.

## వికారాబాద్ లో దొంగల భీభత్సం

**చట్టం, వికారాబాద్:** వికారాబాద్ అలంపల్లి సినిమాక్స్ వెనకాల గల్లీలో రాత్రి రంజాన్ సందర్భంగా తమ సొంత గ్రామానికి వెళ్లిన సమయంలో ముస్లింల ఇళ్లల్లో గుర్తు తెలియని దొంగలు చొరబడ్డారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఇదే ఏరియాలో జరిగాయి. వికారాబాద్ లో ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినా పెద్దగా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి గడువు పెంపు



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** రాజీవ్ యువ వికాస్ పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్కు పలు సూచనలు చేశారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2 లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది.రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడ ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఫిజికల్ గా అప్లికేషన్లు తీసుకొని కరెక్ట్ గా ఉన్నది లేనిది చెక్ చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలు మార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. నిరుద్యోగులైన యువత ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకొని ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేసిన తర్వాత వాటిని తీసుకొని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్ లలో ఆన్లైన్లో ఎంట్రీ చేస్తున్నామని, సూచనల ప్రకారము హెల్ప్ డెస్క్ కార్యాలయంలో ఫిజికల్ గా అప్లికేషన్లు అందుబాటులో ఉంచి తీసుకుంటామని అన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనార్టీ అధికారి సంజీవరావు, ఎస్సీ కార్పొరేషన్ ఉపేందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అనసూయ, మెప్మా పిడి రాజేష్, డి ఆర్ డి ఓ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాగల నాలుగు రోజులు వర్షాలు

- ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ హైదరాబాద్



**చట్టం ;**తెలంగాణలో రాగల నాలుగు రోజుల పాటు పలుచోట్ల పలుచోట్ల వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ద్రోణి ప్రభావం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రేపటి నుంచి వచ్చే నాలుగు రోజులు క్రమంగా రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని చెప్పింది. మంగళశారం నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడకు ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని.. వికారాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు కురుస్తాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నల్గొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గురువారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు పడే ఛాన్స్ ఉందంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.

## విద్యార్థినుల జుట్టు పట్టుకుని పోలీసులు ఈడ్చుకెళ్లడమేనా ఇందిరమ్మ రాజ్యం..

- నిలదీసిన బీఆర్ఎస్ నేత



**చట్టం ;**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై జరిగిన పోలీసు అణచివేతను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి తీవ్రంగా ఖండించారు.పండుగ రోజున విద్యార్థులపై పోలీసులను ఉసిగొల్పడం, యూనివర్సిటీలో వందలాది పోలీసులను మోహరించి నిరసన తెలియజేసిన విద్యార్థినుల్ని లాఠీలతో కొట్టడం, జుట్టుపట్టుకుని పోలీసులు స్టేషన్‌కి ఈడ్చుకెళ్లడం.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు. కేంద్ర విద్యాసంస్థలకు చెందిన భూములను రాష్ట్ర ప్రభుత్వం తమ వ్యాపార ప్రయోజనాలకు వాడుకోవడమేంటని కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును, రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పటాపంచలు చేస్తోందని మండిపడ్డారు. విద్యాసంస్థల భూముల అమ్మకాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నారా అని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే, నిలదీస్తే హింసించడమేనా మీ ప్రజాస్వామ్యం అని అడిగారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 48(A) ప్రకారం జీవవైవిధ్యాన్ని రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. 400 ఎకరాల భూమిలో ఉన్న వన్యప్రాణులను నాశనం చేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు భూమిని అప్పగించాలనుకోవడం ఎంతవరకు న్యాయమేని ప్రశ్నించారు. భూముల వేలాన్ని నిలిపివేయడానికి పర్యావరణ, అటవీ శాఖలు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.యూనివర్సిటీ భూములను రక్షించేందుకు భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని పార్టీలకతీతంగా మద్దతు పలకాలని ఆయన కోరారు. తెలంగాణలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు యూనివర్సిటీ భూముల వ్యవహారంపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర విశ్వవిద్యాలయ భూముల పరిరక్షణపై వాళ్ల వైఖరి ఏమిటనేది తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూములపై పునరాలోచించి, నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి, ప్రజా వ్యతిరేక నిరసనలకు అవకాశం ఇచ్చిన వారవుతారని హెచ్చరించారు.

## అశ్వవాహనంపై ఆదిదంపతుల కటాక్షం.. శ్రీశైలంలో ముగిసిన ఉగాది మహోత్సవాలు



**శ్రీశైలం :** శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవరోజు సోమవారం చండీశ్వరస్వామికి షోడషోపచార క్రతువులు చేసిన అనంతరం ఈవో శ్రీనివాసరావు దంపతులు రుద్రహోమం, నిత్యహోమాల పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, మహదాశీర్వచన పూజాధికాలు జరిపించారు. ఆలయ ప్రాకారం లోని మల్లికా గుండంలో వైదిక శాస్త్రోక్త అవబృదస్నానం చేయించిన తర్వాత వసంతోత్సవాన్ని నిర్వహించారు. అవబృదంలో భాగంగా చండీశ్వరున్ని ఆలయ ప్రదక్షిణ చేసి ప్రాకారంలోని మల్లికా గుండం వద్దకు తోడ్కొనివచ్చి వేదమంత్రాలతో షోడషోపచార క్రతువులు పంచామృతాలు శుద్ధజలాలతో సహస్రధార చక్రస్నానం చేయించారు. అనంతరం స్వామివారిని తలపై ధరించి పుణ్యస్నాన కార్యక్రమం వైభవంగా జరిపించారు.


## భూమి అమ్మకపోతే ప్రభుత్వం నడవదు

- బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ అరాచకం ఎక్కువైంది
- విద్యార్థులపై లాఠీచార్జ్ చేసినవారి మీద చర్యలు తీసుకోవాలి
- రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమయ్యాయి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎంను గెలిపించడమే వారి ఎజెండా
- ఎంతమంది ఏకమైనా బీజేపీ ప్రభంజనాన్ని ఆపలేరు
- కేంద్రమంత్రి బండి సంజయ్



**చట్టం హైదరాబాద్ :** రాష్ట్రంలో గత బీఆర్ఎస్ పాలన కంటే కాంగ్రెస్ పాలనలోనే అరాచకత్వం ఎక్కువైందని బండి సంజయ్ ఆరోపించారు. హెచ్‌సీయూలో విద్యార్థులను కొట్టడం ఎంత వరకు కరెక్ట్? అని ప్రశ్నించారు. అమ్మాయిలను మెడలు పట్టుకుని లాక్కెళ్లడం దారుణమన్నారు. వర్సిటీలో 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా? అని ప్రశ్నించారు. సోమవారం నాంపల్లిలోని బీజేపీ ఆఫీస్ వద్ద ఆయన మాట్లాడారు. వర్సిటీలో భూములు అమ్మితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యా కమిషన్ పదవులు తీసుకున్న అర్బన్ నక్సల్స్ ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదు. భూముల వేలం ఆపాలని డిమాండ్ చేస్తున్నాం. నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఏకమయ్యాయని బండి సంజయ్ ఆరోపించారు. హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని గెలిపించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమై ఆ పార్టీకి సహాయం చేస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు ఉన్నా సరే వారికి ఎంఐఎంతో ఉన్న అనుబంధం కారణంగా పోటీ చేయడం లేదన్నారు. ఎంతమంది ఏకమైనా బీజేపీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. నిరుద్యోగ అభ్యర్థులకు కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేస్తోందని.. గ్రూప్ 1 అభ్యర్థుల అనుమానాలు తీర్చకముందే ఫలితాలు ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. ఏదో హడావిడిగా నియామక పత్రాలు అందజేసి గొప్పలు చెప్పుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆరాటపడుతున్నారని విమర్శించారు. మోడీ ఫొటో ఎందుకు లేదు కాంగ్రెస్ సన్నబియ్యం ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని.. కాని అందులో కేంద్రానికి కూడా వాటా ఉందని సంజయ్ అన్నారు. ప్రతి కిలోకు రూ.40 చొప్పున కేంద్రం భరిస్తుందని పేర్కొన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏడాదికి రూ.10 వేల కోట్లు ఇస్తోందని.. ఈ విషయాన్ని ఎక్కడైనా తాను నిరూపించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. పథకం అమలు నేపథ్యంలో తాము సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పెట్టొద్దని తాము అనలేదని..కానీ ప్రధాని మోడీ ఫొటో ఎందుకు పెట్టలేదో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి చర్యలను మానుకోవాలని హితవు పలికారు.

## పీఎం సెక్రటరీగా నిధి తివారీ



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా నిధి తివారీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీవోపీటీ) ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర క్యాబినేట్ నియమకాల కమిటీ ఆమె నియామకాన్ని ఆమోదించింది. 2014 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ అధికారిణి జనవరి 6, 2023 నుంచి ప్రధానమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. అంతకుముందు 2022లో పీఎంవోలో అండర్ సెక్రటరీగా చేరారు. గతంలో ఆమె విదేశాంగ మంత్రిత్వ శాఖలో అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో పనిచేశారు. ఈ నేపథ్యంలోనే ఆమె మోదీ ప్రైవేట్ కార్యదర్శిగా నియామకం జరిగింది. ఇక తివారీ పీఎంవోలో మూడు సంవత్సరాలకు పైగా పనిచేశారు. 2013లో సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి ముందు, ఆమె వారణాసిలో అసిస్టెంట్ కమిషనర్ (వాణిజ్య పన్ను విభాగంలో)గా పనిచేశారు. ఆ తర్వాత ఆమె ఉద్యోగంతో పాటు 2014 సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమై.. 96వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుతం నిధి ఈ పీఎంవోలో ప్రధానమంత్రి కార్యాలయంపీఎంలో డిప్యూటీ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇదిలా ఉండగా, పీఎంవోలో చేరడానికి ముందు నిధి తివారీ విదేశాంగ మంత్రిత్వశాఖలోనూ పని చేశారు. ఆమె నిరాయుధీకరణ, అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో ఉద్యోగం చేశారు. భారత్‌కు అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచడంలో నిధి తివారీకి ఉన్న నైపుణ్యమే పీఎంవోలో కీలకపాత్ర పోషించే స్థాయికి చేరుకున్నారనేది అధికారిక వర్గాల సమాచారం. కాగా, ప్రధానమంత్రికి ఇప్పటివరకు ఇద్దరు ప్రైవేట్ కార్యదర్శులు ఉండగా..ఒకరు వివేక్ కుమార్ మరొకరు హార్దిక్ సతీశ్చంద్ర షా..ఇప్పుడు మూడో ప్రైవేట్ సెక్రటరీగా నిధి అగర్వాల్ నియామకం అయ్యారు.

## హారతి ఇస్తుండగా మంటలు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి గిరిజా వ్యాస్ అగ్నిప్రమాదంలో గాయపడ్డారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్‌లో తన నివాసంలో పూజ సమయంలో హారతి నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు.. మెరుగైన వైద్యం కోసం ఆమెను అహ్మదాబాద్‌కు తరలించాలని సూచినట్లు సమాచారం. ఇంట్లో ఆమె హారతి ఇస్తుండగా.. కింద వెలుగుతున్న దీపం నుంచి మంటలు ఆమె దుపట్టాకు అంటుకోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు గిరిజా వ్యాస్(79) సోదరుడు గోపాల్ శర్మ తెలిపారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారన్నారు. ప్రముఖ కాంగ్రెస్ నాయకురాలైన గిరిజా వ్యాస్ గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రిగా సేవలందించారు. రాజస్థాన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా, జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గానూ పనిచేశారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM